నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 23-8-2019 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 16 పేజీలు 8 వెల: రూ.1/-

దేశానికే సిగ్గు చేటు : ఎంకే స్టాలిన్

చెన్నై, ఆగష్టు 22: ఐఎన్ఎక్స్ మీడియా వ్యవహారం కేసులో కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిదంబరంను నిన్న రాత్రి సీబీఐ అధికారులు అరెస్టు చేసిన విషయం విదితమే. చిదంబరం అరెస్టుపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ మాట్లాడుతూ.. చిదంబరం నివాసం వద్ద సీబీఐ అధికారులు ఆయనను అరెస్టు చేసేందుకు గోడ దూకి వెళ్లారు. ఇలా చేయడం దేశానికే సిగ్గు చేటు అని స్టాలిన్ పేర్కొన్నారు. రాజకీయ విద్వేషంతోను చిదంబరంను అరెస్టు చేశారన్నారు. ముందస్తు బెయిల్ కోరినప్పటికీ ఆయనకు బెయిల్ రాకుండా చేసి అరెస్టు చేయడం అన్యాయమన్నారు. చిదంబరం అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని స్టాలిన్ స్పష్టం చేశారు.

చిదంబరం చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

- కార్తీచిదంబరం కంపెనీల లావాదేవీలపై సీబీఐ విచారణ
- విదేశాల నుంచి వచ్చిన నిధులపై లోతుగా దర్యాప్తు
- ఇంద్రాణీ ముఖర్జీ పాత్రపై ప్రశ్నల వర్షం
- సీబీఐ కార్యాలయం వద్ద పటిష్ఠ బందోబస్తు
- వ్యక్తిగత కక్ష సీబీఐ ద్వారా తీర్చుకుంటున్నారా?
- సీబీఐ, ఈడీ కేంద్రం చేతిలో కీలుబొమ్మలా మారాయి
- కేంద్రంపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు
- ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తున్నారు - కార్తి చిదంబరం

చిదంబరం అరెస్ట్‌పై ఢిల్లీలో మాట్లాడుతున్న హోం శాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి.

న్యూఢిల్లీ, ఆగస్టు22(ఆంఎన్ఎ) : ఐఎన్ఎక్స్ మీడియా కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరంను సీబీఐ అధికారులు ప్రశ్నించారు. బుధవారం ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సీబీఐ ప్రధాన కార్యాలయంలో ఆయనను కొందరు సీబీఐ అధికారులు ప్రశ్నించారు. కార్యాలయంలోని మొదటి అంతస్తులో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం మధ్యాహ్నం సమయంలో కోర్టులో హాజరుపర్చారు. రెండుగంటల పాటు సాగిన విచారణలోరెండు రౌండ్‌లలో విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా ఇంద్రాణీ ముఖర్జీ పాత్రపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కానీ చిదంబరం మాత్రం అన్ని ప్రశ్నలకు మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం. ముఖ్యంగా కార్తీ చిదంబరం కంపెనీల లావాదేవీలపై, విదేశాల నుంచి వచ్చిన నగదుపై ప్రశ్నించినట్లు సమాచారం. కాగా సీబీఐ అధికారుల ప్రశ్నలకు చిదంబరం ఎదురు ప్రశ్నించినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే సీబీఐ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరంను ఢిల్లీలోని సీబీఐ నూతన ప్రధాన కార్యాలయంలో విచారించారు. సరిగ్గా ఎనిమిదేళ్ల క్రితం చిదంబరం అతిథిగా వచ్చి ఆ భవనాన్ని ప్రారంభించారు. అప్పట్లో ఆయన హోంశాఖా మంత్రి హోదాలో ఈ భవనాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌తో కలిసి ప్రారంభించారు. 2011 జూన్ 30న జరిగిన ఆ కార్యక్రమంలో ఆయనతో పాటు అప్పటి కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి కపిల్ సిబల్, మరో కేంద్ర మంత్రి వీరప్ప మొయిలీ కూడా పాల్గొన్నారు. ఇప్పుడు చిదంబరాన్ని అదే భవనంలో విచారిస్తుండటం గమనార్హం.

మాజీకేంద్ర మంత్రి చిదంబరం అరెస్ట్‌ను నిరసిస్తూ తమిళనాట ఆందోళనకు దిగిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తున్నారు - కార్తి చిదంబరం

మాజీ కేంద్రమంత్రి చిదంబరాన్ని రాత్రి సీబీఐ అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయన కుమారుడు కార్తి చిదంబరం గురువారం ఢిల్లీకి చేరుకున్నారు. చెన్నై నుంచి బయల్దేరిన ఆయన ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుని అక్కడ విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వంలోని అవినీతిని ఎండగడుతున్నందుకే చిదంబరంపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమాలను ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారని మండిపడ్డారు. తనకు ఇప్పటికి 20సార్లు సమన్లు జారీ చేశారని, నాలుగు సార్లు తమ ఇంటిపై సీబీఐ దాడులు చేసిందని, ఇప్పటివరకు వాటిపై కేసు పెట్ట లేదన్నారు. తన జీవితంలో ఇంతవరకు పీటర్, ఇంద్రాణీ ముఖర్జీని కలవనే లేదని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ సమయంలోనే వారిని తొలిసారి కలిశానని, ఎఫ్ఐపీబీలో తనకు ఎవరూ తెలీదని, ఆ పద్ధతి కూడా తనకు తెలియదని తెలిపారు.

సీబీఐ ద్వారా వ్యక్తిగత కక్ష తీర్చుకుంటున్నారా? - కాంగ్రెస్

చిదంబరం అరెస్టును కాంగ్రెస్ ఖండించింది. ఆ పార్టీ నేతలు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. సీబీఐ, ఈడీ కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారాయంటూ మండిపడ్డారు. గురువారం రణ్‌దీవ్ సుర్జేవాలా, సల్మాన్ ఖుర్షిద్ మాట్లాడారు. సీబీఐ, ఈడీలను కేంద్రం చేతిలోకి తీసుకుందని, వ్యక్తిగత ప్రతీకారాలు తీర్చుకునేందుకు ఉపయోగించుకుంటోందన్నారు. చిదంబరాన్ని అరెస్టు చేసిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రశ్నించే వారినే లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తోంని ఆరోపించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి, రూపాయి విలువ క్షీణత వంటి తీవ్రమైన అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే చిదంబ రం అరెస్టు డ్రామా ఆడుతునా న్నరని, జైలులో శిక్ష అనుభవిస్తున్న ఓ మహిళ మాటల ఆధారంగా.. 40ఏళ్ల నుంచి ప్రజా సేవ చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేస్తారా అంటూ మండిపడ్డారు. చిదంబ రం మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ఎలాంటి ఆధారాలు లేవని, కనీసం చార్జిషీట్ కూడా లేదని, ఇక సీబీఐ, ఈడీ అధికారుల తీరు కూడా అదే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిదంబరం లొంగిపోవాల్సింది - బీజేపీ ఎంపీ సత్యపాల్ సింగ్

మాజీ కేంద్రమంత్రి పి. చిదంబరంపై భాజపా ఎంపీ సత్యపాల్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశరాజకీయాల్లో ఆయన ఎన్నో బాధ్యతలు చేపట్టారని, ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను నమ్మలేకపో తున్నాన న్నారు. గురువారం ఈయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర హోం మంత్రిగా, ఆర్థిక మంత్రిగా చిదంబరం ఎంతో సేవ చేశారని, ఆయన తెలివైన వారు, మేధావి. చట్టం, న్యాయం గురించి తెలిసిన వ్యక్తి. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను నమ్మలేకపోతున్నానని అన్నారు. కానీ, కోర్టు ఆదేశాలిచ్చిన తర్వాత ఆయన అలాచేసి ఉండకూడదని, ఇప్పుడేం జరుగుతుందో ఆయనకది మంచిది కాదని, కోర్టు ఆదేశాలిచ్చిన వెంటనే లొంగిపోయి ఉంటే ఆయన గౌరవాన్ని కాపాడుకునే వారని అన్నారు.

తెరాసలో 60లక్షల సభ్యత్వాలు

- రాష్ట్రంలో తెరాస కంటే బలమైన పార్టీ ఏదీ లేదు
- టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : తెరాస 60 లక్షల సభ్యత్వాలను పూర్తి చేసుకొన్నట్లు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. గురువారం పార్టీ నాయకులతో సభ్యత నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటితో సభ్యత్వ నమోదు ముగిసిందని వెల్లడించారు. రాష్ట్రంలో తెరాసను మించిన బలమైన పార్టీ లేదన్నారు. భారీగా సభ్యత్వాల నమోదుకు కృషి చేసినందుకు పార్టీ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేలు, వర్ధన్నపేటలు ముందువరుసలో నిలిచాయన్నారు. అన్ని జిల్లాల్లో తెరాస పార్టీ కార్యాలయాల నిర్మాణాలను వేగవంతం చేయాలని కేటీఆర్ సూచించారు. రాబోయే దసరా పండగకు పార్టీ కార్యాలయాలను ప్రారంభించాలన్నారు. ఆమేరకు ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తయ్యేలా స్థానిక నాయకులు దృష్టిసారించాలని సూచించారు. తెలంగాణలో బలమైన పార్టీ ఒక్క టీఆర్ఎస్ పార్టీనేనని అన్నారు. 60లక్షల సభ్యత్వాలు ఉన్న పార్టీ తమదని, టీఆర్ఎస్‌ను ఢీకొట్టే పార్టీ తెలంగాణలో లేదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో భాజపాకు కేవలం 12లక్షల సభ్యత్వాలు మాత్రమే ఉన్నాయని వెల్లడించారు. మాకు ఆ పార్టీ ప్రత్యామ్నాయం కాదని తెలిపారు. తెలంగాణలో టీఆర్ఎస్ కంటే బలమైన పార్టీ ఏదీ లేదన్నారు. పార్టీ చరిత్రలోనే మొదటిసారిగా భారీ సభ్యత్వం నమోదు అయిందన్నారు. క్రియాశీల సభ్యులుగా ఉన్న 20 లక్షల మందికి పార్టీ ఐడీ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 15 రోజుల్లో సభ్యులకు కార్డులను అందిస్తామన్నారు. కమిటీల నిర్మాణం ఆగస్టు 31లోపు పూర్తి చేస్తామన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా కమిటీల కూర్పు ఉంటుందని కేటీఆర్ తెలిపారు.

చిదంబరం అరెస్ట్‌లో ప్రభుత్వ ప్రమేయం లేదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం అరెస్టు విషయంలో ఎవరి ప్రమేయం ఉండదని, చట్టం తనపని తాను చేసుకపోతుందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. చిదంబరం కేసు వ్యవహారాన్ని సిబిఐ చూసుకుంటుందని ఆయన స్పందించారు. చట్టం ప్రకారవే కోర్టు నిర్ణయం తీసుకుంటుందన్నారు. చిదంబరం అరెస్టులో పార్టీ కానీ, ప్రభుత్వ ప్రమేయం ఏమీలేదన్నారు. అవినీతికి పాల్పడిన వ్యక్తులను శిక్షించాలన్న అంశాన్ని ప్రభుత్వాలు నిర్ణయించవని, అవి కోర్టులే చూసుకుంటాయని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజకీయ పెద్దలను సంతోషపెట్టేందుకు చిదంబరాన్ని అరెస్టు చేశారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రణ్‌దీవ్ సుర్జేవాలా ఆరోపించారు. ప్రతీకారేచ్ఛతోనే అరెస్టు చేశారన్నారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో మాజీ కేంద్ర మంత్రి చిదంబ రాన్ని సీబీఐ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయాలపై కాంగ్రెస్ నేతల ఆరోపణలు సరికావన్నారు. ఎప్పటికైనా కేసులను కోర్టులు చూసుకుంటాయని గ్రహించాలన్నారు.

సీఎంకు పార్శిల్స్ పంపిన వ్యక్తి అరెస్ట్

- సికింద్రాబాద్ వ్యక్తిగా గుర్తింపు

హైదరాబాద్, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : గవర్నర్ నరసింహన్, సీఎం కేసీఆర్, మాజీ ఎంపీ కవిత, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు ప్రముఖుల అడ్రస్ లతో పార్శిల్స్ పంపిన వ్యవహారం కలకలం రేపిన సంగతి తెలిసిందే. దీన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు పార్శిల్స్ పంపిన వ్యక్తిని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేశారు. నిందితుడు సికింద్రాబాద్ కి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పోలీసులు గుర్తించారు. నిందితుడి తల్లిదండ్రులను పోలీసులు విచారించారు. ఆగస్టు 17న సీఎం కేసీఆర్ సహా మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వీఐపీల చిరునామాలకు గుర్తుతెలియని వ్యక్తి 62 కాటన్ బాక్స్ లను పంపాడు. ఈ బాక్సుల్లో బాటిల్స్ ఉన్నాయి. అందులో లిక్విడ్ ఉంది. ఇవన్నీ సికింద్రాబాద్ హెడ్ పోస్టాఫీస్ కి వచ్చాయి. ఈ పార్శిల్స్ నుండి దుర్వాసన రావడాన్ని సిబ్బంది గమనించారు. అసలే వీఐపీల అడ్రస్ లు ఉన్నాయి. వారికి పంపాల్సిన పార్శిల్స్ నుంచి దుర్వాసన రావడంతో సిబ్బంది భయపడ్డారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పార్శిల్స్ ఓపెన్ చేయగా అందులో బాటిల్స్ కనిపించాయి. వాటిలో కలర్ లిక్విడ్ ఉంది. దీంతో అవి కెమికల్ బాంబులేమో అని పోస్టాఫీస్ సిబ్బంది, పోలీసులు టెన్షన్ పడ్డారు. ఈ బాటిల్స్ నుండి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపారు. అక్కడ టెస్టులు చేయగా.. బాటిల్స్ లో ఉన్నది కెమికల్ కాదు మురుగు నీరు అని తేలింది. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ పార్శిల్స్ ఓయూలోని పోస్టాఫీస్ నుంచి వచ్చాయి. ఓయూ పరిసర ప్రాంతాల్లో తాగునీరు కలుషితం అయ్యిందని.. ప్రజలు మురుగు, కలుషిత నీటినే తాగుతున్నారనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఇలా చేశారని పోలీసులు గుర్తించారు. బాటిల్స్ తో పాటు పోలీసులు ఓ లేఖని కూడా గుర్తించారు. ఈ మురుగు నీటినే మేము తాగుతున్నాము అని అందులో ఉంది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని గురువారం అరెస్టు చేశారు.

హైదరాబాద్ వేదికగా శాస్త్ర సాంకేతిక సదస్సు

హైదరాబాద్,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): రాష్ట్ర, జాతీయ శాస్త్ర, సాంకేతిక మండలుల తొలి సమావేశాలకు హైదరాబాద్ వేదికైంది. తెలంగాణ రాష్ట్ర సైన్స్, టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం నుంచి మొదటి శాస్త్ర, సాంకేతిక మండలుల సమావేశం ప్రారంభమైంది. బేగంపేట లోని హోటల్ హరిత ప్లాజాలో ఈ సమావేశాలను అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల సైంటిస్ట్ లు, నిపుణులు పాల్గొన్నారు. ఈ సమావేశాలకు కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ సలహా దారులు, యూనివర్సిటీ వీసీలు, ప్రొఫెసర్లు, సైంటిస్ట్ లు, నిపుణులు హాజరయ్యారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ లో ఈ సమావేశం జరుగుతున్నది.

లారీ బీభత్సం: పలు కార్లు ధ్వంసం

హైదరాబాద్, ఆగస్ట్ 22 (ఆర్ఎన్ఎ): హైదరా బాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఓ లారీ భీభత్సం సృష్టించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ కూడలి వద్ద అదుపు తప్పి పలు వాహనాలను, విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బోల్తాపడింది. ఈ ఘటనలో స్తంభం విరిగి 4 కార్లు ధ్వంసమయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గురువారం వేకువజామున నగరం నుంచి విజయవాడవైపు వెళ్తున్న ఓ లారీ అబ్దుల్లాపూర్‌మెట్ కూడలి వద్దకు చేరుకునేసరికి అదుపు తప్పి ఓ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి పక్కనే ఉన్న పాన్‌డబ్బా, చాయ్ దుకాణాలను దూసుకుంటూ నిలిపివున్న కార్లపై బోల్తాపడింది. ఈ ఘటనలో నాలుగు కార్లు, ఓ ద్విచక్రవాహనం, ఒక పాన్‌డబ్బా, ఒక చాయ్ బండి పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం కాలేదు. డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గణేష్ నిమజ్జనానికి 26 ప్రత్యేక కొలనులు

వినయాక నిమజ్జనాల పై నగరంలోని చెరువులను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్ దానకిషోర్

హైదరాబాద్, ఆగష్టు 22: చెరువులు కలుషితం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో గణేష్ నిమజ్జనానికి చెరువుల వద్ద ప్రత్యేక కొలనులను జీహెచ్ఎంసీ నిర్మిస్తోంది. ఇప్పటివరకు ఆయా ప్రాంతాల్లో 23కొలనులను సిద్ధంచేయగా, మరో మూడు కొలనుల నిర్మా ణం పురోగతిలో ఉంది. ఇవికూడా నిమజ్జన సమయానికి సిద్ధమవుతాయని అధికారులు భరోసా ఇస్తున్నారు. మొదటిదశలో రూ. 6.95కోట్లతో పది, రూ. 14.94కోట్లతో 15 కొలనుల నిర్మాణం చేపట్టారు. తాజాగా మల్కాజిగిరిలో బండ చెరువులో రూ. ఒక కోటి వ్యయంతో మరో కొలను నిర్మాణాన్ని చేపట్టారు.

ఇందులో ఇప్పటివరకు 23పూర్తయ్యా యి.

జీహెచ్ఎంసీ కమిషనర్ దానకిషోర్ నల్లగూడ చెరువువద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

పూర్తయిన నిమజ్జన కొలనులు...

ఊరచెరువు-కాప్రా, చర్లపల్లి చెరువు-చెర్లపల్లి, అంబీర్ చెరువు-కూకట్‌పల్లి, పెద్దచెరువు-గంగారం శేరిలింగంపల్లి, వెన్నెల చెరువు-జీడిమెట్ల, రంగధాముని కుంట- కూకట్‌పల్లి, మల్కచెరువు-రాయదుర్గ్, నల్లగండ్ల చెరువు-నల్లగండ్ల, పెద్దచెరువు-మన్సూరాబాద్, హుస్సేన్ సాగర్‌లేక్, పెద్దచెరువు-నెక్నాంపూర్, లింగంచెరువు-సూరారం, ముళ్లకత్వచెరువు-మూసాపేట్, నాలోల్ చెరువు, కొత్తచెరువు-అల్వాల్, నల్లచెరువు-ఉప్పల్, వత్తికుంట-రాజేంద్రనగర్, బోయిన్ చెరువు-హస్మత్‌పేట్, మియాపూర్-గురునాథ్ చెరువు, గోపి చెరువు-లింగంపల్లి, రాయసముద్రం చెరువు- రామచంద్రాపురం, హఫీజ్‌పేట్- కైదమ్మ కుంట చెరువు, రాయదుర్గం చెరువు-రాయదుర్గ్ తదితర చెరువులు నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయి.

కాగా, పటాన్‌చెరు వులోని సాకిచెరువు, హుస్సేన్‌సాగర్‌లోలోని అంబేద్కర్‌నగర్ వద్ద, మల్కాజ్‌గిరిలోని బండ చెరువు తదితరచోట్ల కొలనుల నిర్మాణం పురోగతిలో ఉంది. నిమజ్జన సమయానికి ఇవికూడా సిద్ధమవుతాయని అధికారులు వివరించారు.

చరిత్రలో నేటినిజం



తే॥ బాలప్టపై "ప్రకాశశము"
సారించెను తనదు చూపు సాహసంబ్బుమునకై-
పోరాటము జేసి- ప్రజల
కేరింతలలూడ "ఆంధ్రకేసరి" యయ్యెను!!

(ఆగష్టు 23 ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు జననం) -రాధశ్రీ

సెల్: 9494481210

'ఈ చర్చలు ఎందుకు?'

నేటినిజం
శుక్రవారం 23-8-2019

మూడువందల డెబ్బయ్యవ రాజ్యాంగపు అధికరణం రద్దుకావడం పట్ల జమ్మూ కశ్మీర్, లడక్ కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కశ్మీర్ లోయలో జన జీవనం మళ్లీ ప్రశాంతంగా కొనసాగుతోంది. పాకిస్తాన్ ప్రభుత్వ ప్రేరిత, మతోన్మాద ప్రేరిత బీభత్సకారులు బిక్కుబిక్కుమంటూ ఎక్కడో నక్కి ఉన్నారు లేదా తోకలు ముడుచుకున్న తోడేళ్లవలె పాకిస్తాన్‌లోకి జారుకుని ఉన్నారు. ఇలా కల్లోల గ్రస్తమై ఉండిన జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత స్థితి నెలకొని ఉండడం పాకిస్తాన్ జిహాదీ బీభత్స రాజ్యాంగ వ్యవస్థ నిర్వాహకులకు నచ్చని వ్యవహారం, చైనాకు 'గొంతులో పచ్చివెలక్కాయ' వంటి పరిణామం. అందువల్లనే చైనా నియంతలు పాకిస్తానీ బీభత్స ప్రభుత్వాన్ని ఉసిగొలిపారు. ఈ పాకిస్తానీ బీభత్స మృగం మరోసారి అంతర్జాతీయ వేదికలనెక్కి వికృతంగా విలపిస్తోంది. ఈనెల పన్నెండవ తేదీన చైనా రాజధానిలో మన విదేశ వ్యవహారాల మంత్రి సుబ్రహ్మణ్యం జయశంకర్ చైనా విదేశాంగ మంత్రి ఈవాంగ్ ఛీ తోను ఇతర చైనా ప్రభుత్వ ప్రతినిధులతోను చర్చలు జరిపి వచ్చాడు. ఈ చర్చలు జరుగుతుండిన సమయంలోనే 'జమ్మూ కశ్మీర్'ను మరోసారి ఐక్యరాజ్యసమితికి ఎక్కించాలన్న కుట్రకు చైనా నియంతలు రూపకల్పన చేశారు. ఫలితంగా జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి రద్దుకావడం గురించి, కశ్మీర్ పరిస్థితి గురించి భద్రతా మండలిలో చర్చించాలని పాకిస్తాన్ ప్రభుత్వం 'సమితి'కి దరఖాస్తు పెట్టింది.

జమ్మూ కశ్మీర్ మన దేశపు అంతర్భాగమన్న అనాది వాస్తవం అంతర్జాతీయ సమాజానికి తెలుసు. అందువల్ల ఈ పాకిస్తానీ అభ్యర్థనను బహిరంగంగా అధికారికంగా చర్చించడానికి 'మండలి'లోని పదిహేను సభ్య దేశాల ప్రతినిధులలో చైనావాడు తప్ప మరెవరూ సుముఖంగా లేరు. అందువల్లనే పాకిస్తాన్ అభ్యర్థనను 'మండలి' అధ్యక్షుడు తోసిపుచ్చాడు. ఇది పాకిస్తాన్‌కు చైనా దౌత్యరంగ భంగం.. ఈ పరాజయాన్ని వ్యూహాత్మక విజయంగా మార్చుకొనడం చైనా ప్రభుత్వపు 'శకుని'తనం.. 'మండలి'లోని పదహైదు సభ్యదేశాలలో కనీసం తొమ్మిది దేశాల ప్రతినిధులు అంగీకరించాలి. అప్పుడు మాత్రమే ఏ తీర్మానాన్ని అయినా మండలిలో అధికారికంగా చర్చించడానికి వీలుంది. అలా చర్చించి ఆమోదించిన తీర్మానాలను అధికారికంగా ప్రకటించగలరు. ఈ అధికార తీర్మానాలను అమలు జరిపించడానికి సైతం వీలుంది. అలాంటి 'అధికార పరిధి'లో మన దేశపు అంతర్గత వ్యవహారాన్ని, మూడువందల డెబ్బయ్యవ అధికరణం రద్దయిన తరువాత ఏర్పడిన స్థితిని, ఇరికించడానికి పాకిస్తాన్, చైనాలు ఉమ్మడిగాచేసిన కుట్ర ఇలా భగ్నమైంది.. కనీసం జనాంతికంగానైనా అనధికారికంగానైనా 'జమ్మూ కశ్మీర్'ను చర్చించాలని చైనా చేసిన విజ్ఞప్తిని, పాకిస్తాన్‌తో చేయించిన విజ్ఞప్తిని 'మండలి' అధ్యక్షుడు ఆమోదించాడట. ఇలాంటి అనధికార చర్చ 1971లో ఒకసారి – జమ్మూ కశ్మీర్ గురించి– జరిగిందట! మళ్లీ ఇప్పుడు జరుగుతోంది. ఈ 'రహస్య' సంభాషణల ప్రక్రియలో ఎవరు ఏమి మాట్లాడుతారన్నది వెల్లడి చేయడానికి వీలులేదు, అంతే కాదు ఈ చర్చల తరువాత ఎలాంటి తీర్మానాన్ని కూడ ఆమోదించడానికి వీలులేదు. మరి 'ఈ చర్చలు ఎందుకు?' అన్న ప్రశ్నకు సమాధానం ఐరోపా దేశాల వారు, అమెరికా వారు చైనాను మచ్చిక చేసుకొనడానికి యత్నిస్తూ ఉండడం. అంతర్జాతీయ వాణిజ్య ఆధిపత్య సమరంలో ఒకవైపున అమెరికా 'కూటమి' మరోవైపున చైనా 'కూటమి'నిలబడి ఉన్నాయి, తలపడుతున్నాయి. 'ప్రపంచ వాణిజ్య సంస్థ' నియమాల వల్ల తమ దేశానికి అన్యాయం జరిగిపోతోందని, ఈ ప్రపంచీకరణ వ్యవస్థ నుండి నిష్క్రమించడానికి సైతం వెనుదీయబోమని అమెరికా అధ్యక్షుడు దాదాపు ప్రతిరోజూ హెచ్చరిస్తున్నాడు. కానీ మరోవైపు చైనాతో సఖ్యతను పునరుద్ధరించుకోవాలని కూడ డొనాల్డ్ ట్రంప్ యత్నిస్తున్నాడు. ఈ ప్రయత్నంలో భాగమే 'జమ్మూ కశ్మీర్'పై మండలిలో ఈ అనధికార జనాంతిక చర్చ! 'అధికార చర్చ'ను నిరోధించడం ద్వారా మన దేశానికి అనుకూలమన్న అభిప్రాయం ఏర్పరచవచ్చు. జనాంతిక మంతనాలకు అభ్యంతరం చెప్పకపోవడం ద్వారా చైనాకు అనుకూలమన్న భ్రాంతిని పెంపొందించవచ్చు....

రాజకీయవేదికగా ఉదయసముద్రం

కోమటిరెడ్డి పాదయాత్ర ప్రకటనతో కలవరం
రాజకీయ డ్రామా అంటున్న ఎమ్మెల్సీ గుత్తా

నల్లగొండ,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): ఉదయసముద్రం ఇపపుడు మళ్లీ రాజకీయ ఎజెండాగా మారింది. దీనిని పూర్తి చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పాదయాత్ర చేస్తానని కాంగ్రెస కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. నిధుల విడుదల చేయకపోవడంతోనే ఇది ఆగిపోయిందన్నారు. దీంతో ఇప్పుడు కాంగ్రెస్, టిఆర్ఎస్‌ల మధ్య ఈ వ్యవహారం విమర్శలకు వేదికగా మారింది. ఉద్యమ కాలంలో చెప్పినట్లుగానే నల్లగొండ జిల్లాలో సాగు, తాగునీటి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్రెడ్డి అంటున్నారు. 20 ఏండ్లలో జిల్లాలోని ఒక్క ప్రాజెక్టును ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టించుకోలేదని విమర్శించారు. ఆయన కేవలం హుజుర్నగర్, కోదాడలకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ను పూర్తి చేయాలన్న లక్ష్యం టీఆరెస్ కు ఉందని స్పష్టం చేశారు. 2021 డిసెంబర్ నాటికి టన్నెల్ పూర్తికి అగ్రిమెంట్ ఉన్నది. ఎస్ఎల్బీసీ సొరంగమార్గంపై ఆధారపడి బ్రాహ్మణవెళ్ళాంల ప్రాజెక్టు రూపొందించినట్లు చెప్పారు. ఆరు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 190 కోట్లు ఖర్చు పెట్టిందని, మిగతావన్నీ టీఆర్ఎస్ సర్కార్ ఖర్చు చేసిందేనని అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల మధ్య అనవసరంగా విద్వేషాలు కలిగించాలనే దురుద్ధితోనే కాంగ్రెస్ నేతల ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉన్నదో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. టన్నెల్ లైనింగ్ లో వచ్చిన సాంకేతిక సమస్యతో 'ఉదయసముద్రం' ఆలస్యం అవుతుందని, ఆ విషయం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కూడా తెలుసని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మరో పది నెలల్లో ఉదయసముద్రం పూర్తి అవుతుందని, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే పాదయాత్ర నాటకం ఆడుతున్నరని మండిపడ్డారు. నల్లగొండలో ఆయన విలేకరులతో మట్లాడారు. కాంగ్రెస్ నేతలు శ్రీరంగ నీతులు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేతలు అర్థరహిత ఆరోపణలు చేయడం విచారకరమన్నారు.

పార్లే,బ్రిటానియాలపై ఆర్థిక మందగమన ప్రభావం

పదివేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్న పార్లే

న్యూఢిల్లీ,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): ఆర్థిక వృద్ధి మందగమనం ప్రభావం దేశంలోనే అతిపెద్ద బిస్కెట్ తయారీ కంపెనీ పార్లేపై పడినట్టు తెలుస్తోంది. ఫలితంగా 10వేల మంది వరకూ సిబ్బందిని తొలగించే ఆలోచనలో పార్లే ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నట్టు అనధికార వర్గాలు చెబుతున్నాయి. పార్లే బిస్కట్ల అమ్మకాలు స్వల్పంగా పడిపోయినందున వాటి ఉత్పత్తిని కూడా కంపెనీ తగ్గించనుందని, ఫలితంగా 8,000 నుంచి 10,000 మంది ఉద్యోగులను తగ్గించే అవకాశాలు ఉన్నాయని పార్లే కేటగిరీ హెడ్ మయాంక్ షాను ఉటంకిస్తూ ఓ వార్తా సంస్థ పేర్కొంది. 'పరిస్థితి బాగోలేదు. ప్రభుత్వం చొరవ తీసుకోకుంటే ఉద్యోగాల్లో మార్పులు తప్పకపోవచ్చు' అని మయాంక్ తెలిపారు. పార్లే కంపెనీ 1929లో ప్రారంభమై, ప్రస్తుతం లక్ష మంది వరకూ పనిచేస్తున్నారు. కంపెనీలో ప్రత్యక్షంగా, కాంట్రాక్టు కార్మికులుగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని ఉత్పత్తి కేంద్రాల్లో వీరు పనులు చేస్తున్నారు. పార్లే–జీ వంటి ఉత్పత్తుల డిమాండ్ తగ్గిందని, జీఎస్‌టీ కారణంగా ప్యాక్ కాస్ట్ కనిష్టంగా రూ.5కు చేరిందని షా తెలిపారు. ఫలానా ధరకు ఎన్ని బిస్కెట్లు వస్తాయనే విషయంలో వినియోగదారులకు ఒక అవగాహన ఉంటుందని, సహజంగానే ధరల విషయంలో సెన్సిటివ్‌గానే వారుంటారని ఆయన చెప్పారు. కాగా, పార్లేకు ప్రధాన పోటీదారుగా ఉన్న బ్రిటానియా ఇండస్ట్రీస్ సైతం కీలక సమస్యలు ఎదుర్కోంటోందని చెబుతున్నారు. రూ.5కు ఒక బిస్కెట్ కొనుగోలు చేసే విషయంలో వినియోగదారులు ఇప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారని బ్రిటానియా మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ బెర్రీ చెబుతున్నారు. మరోవైపు, బుధవారం ఉదయం బ్రిటానియా షేర్లు 1.5 శాతం పడిపోయాయి.

కాంగ్రెస్‌కు మింగుడు పడని చిదంబర రహస్యం

హైదరాబాద్, ఆగష్టు 22:కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరాన్ని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడం ఇప్పుడు రాజకీయంగా కలకలం రేగుతోంది. కాంగ్రెస్ శ్రేణులంతా ఈ అరెస్ట్‌ను తప్పుపడుతూ, బిజెపిని దుమ్మెత్తి పోస్తున్నారు. అమిత్ షా కావాలనే అరెస్ట్ చేయించారని అంటున్నారు. రాజకీయ టార్గెట్ చేశారని అంటున్నారు. మొత్తంగా ఇప్పుడు చిదంబరం అరెస్ట్ కాంగ్రెస్‌కు కూడా తీరని నష్టంగా భావించాలి. తమ పార్టీవారుచేసిన పనులకు సంబంధించి ఇప్పుడు చర్యలు తీసుకునే కార్యక్రమాలు మొదలయ్యాయి.

ఎందుకంటే వారి హయంలో ఇలాంటివి జరిగితే పెద్దగా పట్టించుకోలేదు గనక..తమ వరకు వచ్చే వరకు తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే చిదంబరం సీనియర్ రాజకీయవేత్త. ఆర్థికమంత్రిగా, హోంమంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. ఐఎన్ఎక్స్ కేసులో నిజానిజాలేంటో బాగా తెలుసు. సిబిఐకి తెలియని విషయాలు కూడా ఆయనకే బాగా తెలుసు. విదేశీ పెట్టుబడులు అప్పనంగా డొల్ల కంపెనీల ద్వారా ఎలా రబట్టిందీ , ఎలా కూడబెట్టిందీ చిదంబరం కుటుంబం మొత్తానికి తెలుసు. సిబై కేసులు పెడుతూ పోగా అరెస్ట్ నుంచి తప్పించుకునే ప్రయత్నంలో కోర్టుల నుంచి ఉపశమనం పొందుతూ వచ్చారు. తీరా కేసులో బలం ఉండడంతో కోర్టులు కూడా అరెస్ట్ చేసి విచారించండని తేల్చడంతో ఇప్పుడు నెపాన్ని బిజెపి పైకి నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమర్థనీయమో చిదంబరానికి తెలియక కాదు. కాకపోతే బిజెపిని విమర్శిస్తే కొంతయినా తన తప్పు బయటకురాకుండా ఉంటుందన్న భావన కూడా అయివుండవచ్చు. కేసులో పసలేకుంటే ఆయన ఎప్పుడో దీనిపై పోరాడే వారు. మొత్తంగా హైడ్రామా అనంతరం బుదశారం రాత్రి అరెస్ట్ చేయడంతో చిదంబరంవ్యవహారం కోర్టుకు వెళ్లనుంది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ఆయనను అరెస్ట్ చేసేందుకు ఆయన ఇంటికొచ్చిన సీబీఐ, ఈడీ అధికారులను వ్యక్తిగత సిబ్బంది అడ్డుకోవడంతో కాసేపు హైడ్రామా నడిచింది. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గత కొద్దిరోజులుగా ఈ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముందస్తు బెయిల్ కోసం చిదంబరం దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో మంగళవారమే చిదంబరం ఇంటికి సీబీఐ అధికారులు వెళ్లారు. అయితే అక్కడ లేకపోవడంతో సీబీఐ బృందం వెనుదిరిగింది. మరోవైపు హైకోర్టు ముందస్తు బెయిల్‌కు నిరాకరించిన నేపథ్యంలో చిదంబరం బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడా ఆయనకు నిరాశ తప్పలేదు. ఊహించని విధంగా బుధవారం రాత్రి కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆయన ప్రత్యక్షమై మీడియాతో మాట్లాడారు. తాను ఏ నేరమూ చేయలేదని.. ఎఫ్ఐఆర్ నమోదైనంత మాత్రాన నేరస్థుడిగా పరిగణించాల్సిన అవసరం లేదని చెప్పారు. మీడియా సమావేశం అనంతరం జోర్‌బాగ్‌లోని ఇంటికి చిదంబరం వెళ్లారు. ఆయనతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ కూడా వెళ్లారు. సీబీఐ, ఈడీ అధికారులు అక్కడికి చేరుకోగా.. చిదంబరం వ్యక్తిగత సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో సీబీఐ అధికారులు గోడదూకి లోపలికి ప్రవేశించి,దిల్లీ పోలీసుల సహకారంతో సీబీఐ ఆర్థిక, నేర విభాగ జాయింట్ డైరెక్టర్ చిదంబరాన్ని అదుపులోకి తీసుకున్నారు. కారులో సీబీఐ ప్రధాన కార్యాలయానికి ఆయన్ను తరలించారు. తనపై సీబీఐ, ఈడీకి చెందిన ఎలాంటి కేసులూ చిదంబరం అంటున్నారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసు.. తాజాగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో దిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఊహించని విధంగా ఆయన మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎలాంటి నేరం చేయలేదని.. సీబీఐ, ఈడీ నుంచి ఎలాంటి ఛార్జ్‌షీట్ తనపై లేదని చెప్పారు. ఈ అంశంలో తనతో పాటు కుమారుడిపైనా అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారమంతా రాజకీయ ప్రేరేపితమేనని.. కక్ష సాధింపు చర్యలు తప్ప మరొకటి కాదని ఆరోపించారు. ఎఫ్ఐఆర్ నమోదైనంత మాత్రాన ఎవరూ నేరస్థుడు కాదని చిదంబరం వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర పాటు మధ్యంతర బెయిల్‌పై ఉన్నానని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా ఉందని తాను నమ్ముతున్నానని చెప్పారు. చట్టాన్ని తాను గౌరవిస్తానని..సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని చిదంబరం స్పష్టం చేశారు.

నిజానికి దేశరాజకీయాల్లో ఆయన ఎన్నో బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలునిజానికి ఆయనకుకూడా మింగుడుపడని వ్యవహారాలుగానే చూసుకోవాలి. ఆయన తెలివైన వాడే గాకుండా మేధావి. చట్టం, న్యాయం గురించి తెలిసిన వ్యక్తి. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలపై ఆయనకు తెలిసినంతగా ఎవరికి ఎక్కువగా తెలియదు. కోర్టు ఆదేశాలిచ్చిన వెంటనే లొంగిపోయి ఉంటే ఆయన గౌరవాన్ని కాపాడుకునే వారు. అక్రమాలను ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారని కాంగ్రెస్ మండిపడుతోంది. నిజానికి రాజకీయంగా అక్రమాలకు పాల్పడిన వారిని బోనులో నిలబెట్టాలన్న అన్నాహజారే ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. అధికారాలను అడ్డం పెట్టుకుని అడ్డంగా సంపాదించిన వారికి ఓ గుణపాఠం కావాలి. చట్టం కళ్లుగప్పినా తప్పించుకోలేమనిగుర్తుంచుకోవాలి.

నిజాలు బయటపెట్టిన ఇంద్రాణీ ముఖర్జీ

మలుపు తిరిగిన ఐఎన్ఎక్స్ కేసు
అదే సిబిఐకి గట్టి ఆధారంగా దొరికింది

న్యూఢిల్లీ,ఆగస్టు22 (ఆంఎన్ఎ): ఇంద్రాణీ ముఖర్జీ ఎవరో తెలియదని కాంగ్రెస్ ఎంపి ఇచిదంబరం తనయుడు కార్తీ చిదంబరం అంటున్నారు. కానీ ఆమె వల్లనే ఇప్పుడు కేసు ముందుకు కదిలిందన్నది కార్తీకి తెలియంది కాదు. ఇంద్రాణి పేరు ఇప్పటికే దేశమంతా మార్మోగింది. ఆస్తి కోసం తన సొంత కుమార్తెను దారుణంగా కడతేర్చిన ఓ హంతకి అని తేలింది. తన కూతురు షీనా బోరా పేరిట భారీ మొత్తంలో సొమ్మును విదేశాల్లో దాచిపెట్టారు ఇంద్రాణీ. పరిస్థితులు వికటించడంతో పెద్ద స్కెచ్ వేసి మొదటి భర్త సాయంతో షీనాను చంపేశారు. అలాంటి ఇంద్రాణి ఇప్పుడు చిదంబరం చుట్టూ ఈడీ వల బిగుసుకోవడానికి కారణం అని తెలుస్తోంది. ఆమెతో పాటు ఐఎన్ఎక్స్ మీడియా స్కాంలో రెండో భర్త పీటర్ ముఖర్జీ సహా నిందితులు. ఆ మీడియా సంస్థ పెట్టింది ఇంద్రాణీయే! వీరు మీడియా లాబీయిస్టులు. ఇందులో పీటర్ .. చిదంబరం కుమారుడు కార్తికి వ్యాపార సలహాదారు. ఆ పరిచయాన్ని అడ్డం పెట్టుకుని ఇంద్రాణీ ఐఎన్ఎక్స్ కేసులో 26 శాతం వాటా అమ్మకానికి అనుమతి కోరారు. కానీ ఎఫ్ఐపీబీ తొలుత ఆమె దరఖాస్తును తిరస్కరించింది. చిదంబరం కూడా రూ 4.62 కోట్ల మేర వాటా అమ్మకానికే అనుమతినిచ్చారు. ఆ సమయంలో కార్తి ఓ బేరం పెట్టారు. 'విదేశాల్లోని తన సంస్థలకు చెల్లింపుల్లో సాయపడితే ఈ డీల్ కుదరుస్తానన్నది ఆ ప్రతిపాదన. ఇందుకు పీటర్ ఒప్పుకున్నారు. మనీ లాండరింగ్ ద్వారా ఎంత మొత్తాన్ని తరలించిందన్నది ఇంద్రాణీ వెల్లడించకపోయినా దాదాపు రూ. 300 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్లు ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. తర్వాత కార్తిని ఇంద్రాణీ ఓ స్టార్ హోటల్లో కలిసి 10 లక్షల డాలర్ల మేర చెల్లించడానికి చర్చలు జరిపారు. చివరకు రూ 3.5 కోట్ల చెల్లింపుకు ఒప్పందం కుదిరింది. ముఖర్జీ దంపతులు ఆ మొత్తాన్ని కార్తి చిదంబరానికి సింగపూర్‌లో ఉన్న సంస్థ అడ్వాంటేజ్ సింగపూర్‌కు బదలాయించారు. ఈ వివరాలన్నింటినీ ఇంద్రాణీ సీబీఐ దర్యాప్తులో బయటపెట్టేశారు. అప్రూవర్‌గా మారారు. ముఖ్యంగా చిదంబరం పాత్రను, ఆయనతో తన భేటీలను ఆమె సవివరంగా తేదీలతో సహా వివరించారు. ఇవే ఇప్పుడు కీలంగా మారాయి. చిదంబరంపై గట్టిగాకేసు వేసిలోపల వేయడానికి తగిన ఆధారాలు అయ్యాయి. ఇవన్నీ తెలియనట్లు ఇంద్రాణిని తామ ఽకోర్టులో మాత్రమే చూశామని కార్తీ చిదంబరం బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. కేసులో పనలేకపోతే అరెస్ట్ చేస్తూ ఊరుకునేంత అమాయకుడు చిదంబరం కాదని గుర్తించాలి.

చిదంబరంపై జివిఎల్ విమర్శలు

మాల్యా, నీరవ్ జాబితాలో ఉన్నారని ఆరోపణలు

న్యూఢిల్లీ,ఆగస్టు22 (ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంను దేశం వదిలి పరారైన విజయ్ మాల్యా, నీరవ్ మోదీలతో బీజేపీ పోల్చింది. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చిదంబరం సెంట్రల్ ఏజెన్సీలతో సహకరించడం లేదని, కేసు దర్యాప్తునకు సహకరించకుండా విజయ్ మాల్యా, నీరవ్ మోదీలా ఆయన ప్రవర్తిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రతినిధి జీవీఎల్ నరసింహ బుధవారంనాడు అన్నారు. ఎన్ఎక్స్ మీడియా కేసులో తాజా పరిణామాలపై నరసింహ మాట్లాడుతూ, చిదంబరం స్వేచ్ఛగా ఐఎన్ఎక్స్ మిడియా కేసును ఎదుర్కొనేందుకు కాంగ్రెస్‌కు ఎలాంటి అభ్యంతరాలు లేకపోయినప్పటికీ చిదంబరం మాత్రం కేంద్ర దర్యాప్తు సంస్థలకు సహకరించడం లేదన్నారు. దర్యాప్తు సంస్థలకు ముఖం చాటేసి దేశం వదిలి పరారైన విజయ్ మాల్యా, నీరవ్ మోదీ తరహాలో చిదంబరం వ్యవహరిస్తున్నారని, ఇదెంత మాత్రం సరికాదని ఆయన అన్నారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో అరెస్టు చేయకుండా తాత్కాలిక రక్షణ కల్పించాలని చిందబరం పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చిన నేపథ్యంలో జీవీఎల్ నరసింహా తాజా వ్యాఖ్యలు చేశారు.

ఆ సీసాల్లోవి మురుగునీరే..!

– నేతలకొచ్చిన పార్శిల్లో నీరేనని తేల్చిన ఫోరెన్సిక్ ల్యాబ్ సిబ్బంది
– ఊపిరిపీల్చుకున్న పోలీసులు

హైదరాబాద్, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : సికింద్రాబాద్ ప్రధాన తపాలా కార్యాలయానికి వచ్చిన పార్శిల్స్ లో ఏముందనే విషయం మీద పోలీసులు నిగ్గు తేల్చారు.

మంగళవారం పోస్టులో వచ్చిన సీసాల ద్రావణాన్ని పోలీసులు పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. పార్శిల్‌లోని సీసాల్లో ఉన్నది రసాయనాలు, లిక్విడ్ బాంబు కాదని, అవి మురుగు నీరు అని ఫోరెన్సిక్ ల్యాబ్ లో తేల్చారు. పార్శిల్ లో ఉన్నది రసాయనాలు కాదని తేలడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తమ సమస్యను చాటేందుకే ఓయూకి అజ్ఞాత వ్యక్తులు ఈ పనికి పాల్పడ్డారని పోలీసులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు అధికారులు పార్శిల్ లో ఒక లేఖను కనుగొన్నారు. ఓయూలో మురుగునీరునే తాగుతున్నామని లేఖలో అజ్ఞాత వ్యక్తులు పేర్కొన్నారు.

ఈ నెల 17న అజ్ఞాత వ్యక్తి వీఐపీల పేర్లతో 62 కాటన్ బాక్స్‌లు బుక్ చేసినట్లు గుర్తించారు. సీఎం కేసీఆర్‌తో పాటు కేటీఆర్, డీజీపీ, సినీ ప్రముఖుల పేర్లతో సదరు వ్యక్తి పార్శిల్ బుక్ చేశాడు. పార్శిల్ పంపిన అజ్ఞాత వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కేసీఆర్, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు, మాజీ ఎంపీ కవిత, డీజీపీ మహేందర్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.అంజనీకుమార్, ఐదుగురు డీసీపీలు ఇలా అంతా ప్రముఖులే కావడంతో సీరియస్ గా తీసుకున్న పోలీసులు నిగ్గు తేల్చారు.

టీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం

–దేవరకొండ సభలో ఉత్తమ్ వెల్లడి

నల్గొండ,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): తెలంగాణలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్సేనని పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బిజెపి తోక పార్టీ అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయిన అన్నారు. దేవరకొండలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉత్తమ్, జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ బలపడదన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీలేదని తెలిపారు. 2023లో టీఆర్ఎస్‌ను ఓడిస్తామని ప్రకటించారు. కేసీఆర్ అసమర్థత వల్లే గిరిజనులకు రిజర్వేషన్లు అమలు కావడంలేదన్నారు. కేసీఆర్ ఇప్పటివరకు ఏ ప్రాజెక్టులు పూర్తిచేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

చిదంబరంపై రాజకీయ కక్ష

–కేంద్రం తీరుపై మండిపడ్డ స్టాలిన్

చెన్నై,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): కష్టకాలంలో కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరానికి డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ బాసటగా నిలబడ్డారు. చిదంబరంను అరెస్టు చేయడానికి సీబీఐ, ఈడీ చేస్తున్న ప్రయత్నాలపై ఆయన మండిపడ్డారు.

రాజకీయ కక్షతోనే చిదంబరం అరెస్టుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. చిదంబరాన్ని అరెస్టు చేసేందుకు సీబీఐ జరుపుతున్న ప్రయత్నాలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్టాలిన్ సమాధానమిస్తూ, చిదంబరం న్యాయ నిపుణుడని, ఆయన లీగల్‌గానే పరిస్థితులను ఎదుర్కోగలరని స్టాలిన్ అన్నారు. జమ్మూకశ్మీర్‌లో అరెస్టు చేసిన నేతలను విడుదల చేయాలన్న డిమాండ్‌పై డీఎంకే గురువారంనాడు ఢిల్లీలో నిరసన చేపట్టనుందని, తమ ఎంపీలకు డీఎంకే పార్లమెంటరీ పార్టీ నేత టీఆర్ బాలు నాయకత్వం వహిస్తారని చెప్పారు. ఉదయం 11 గంటలకు జరిగే నిరసన కార్యక్రమంలో 14 పార్టీలకు చెందిన ఎంపీలు పాల్గొంటారని స్టాలిన్ తెలిపారు.

రాష్ట్రంలో పాలన గాడితప్పింది

- ఆ విషయం స్వయంగా కేసీఆరే ఒప్పుకున్నారు
- కమీషన్ల కోసమే మిషన్ భగీరథ పుట్టింది
- కాళేశ్వరం, భగీరథపై కేంద్ర విచారణ జరిపించాలి
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు22 (ఆర్ఎన్ఎ) : రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, ఈ విషయాన్ని కలెక్టర్ల సదస్సులో స్వయంగా సీఎం కేసీఆరే ఒప్పుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. కేసీఆర్ తన పాలన అవినీతిమయమైందని గుర్తించారన్నారు. సీఎం వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నందుకు జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. అవినీతికి ద్వారాలు తెరవడం మినహా కేసీఆర్ సాధించిందేమిటని ఆయన ప్రశ్నించారు. అవినీతిని తగ్గించేందుకు కొత్త రెవెన్యూ పాలసీ అంటున్నారంటే... ఇప్పటివరకు అవినీతి జరిగిందని ఒప్పుకున్నట్లే కదా? అని ఆయన అన్నారు. రెవెన్యూ అధికారులను కట్టడి చేయాల్సింది కలెక్టర్లు కాదా?, కలెక్టర్లలను అదుపు చేయాల్సింది సీఎం కాదా? అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. కమీషన్ల కోసమే మిషన్ భగీరథ పుట్టిందని జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తప్పును కప్పి పుచ్చుకునేందుకు సీఎం అధికారులను బలిచేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ముందు రాజకీయ అవినీతిని తగ్గించి...ఆ తర్వాత అధికారుల గురించి మాట్లాడాలన్నారు. టీఆర్ఎస్‌పై బీజేపీ నేత జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నానని అన్నారు. బీజేపీ ఇప్పటికైనా టీఆర్ఎస్ అవినీతి గురించి మాట్లాడటం సంతోషమన్నారు. బీజేపీ నేతలు మాటలతో యుద్ధం కాకుండా.. చేతల్లో చూపించాలన్నారు. కాళేశ్వరం, భగీరథపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

రాష్ట్రపతి నివేదిక కోరినా..

ప్రభుత్వం స్పందించదా?

- విద్యార్థుల ఆత్మహత్యలపై వెంటనే నివేదిక పంపించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కె. లక్ష్మణ్

హైదరాబాద్, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలపై రాష్ట్రపతి నివేదిక కోరినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహి స్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ ఆరో పించారు. ఇంటర్ బోర్డు తప్పిదాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న అనామిక సోదరి ఉదయశ్రీ చదువుతున్న ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ కళా శాలకు కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే రాజసింగ్ బుధవా రం వెళ్లారు. ఈ క్రమంలో ఉదయశ్రీ కళాశాల ఫీజును మాఫీ చేయాలని యాజమా న్యాన్ని లక్ష్మణ్ కోరారు. దీనికి కళాశాల యాజ మాన్యం సానుకూలంగా స్పందించిందని ఆయన తెలిపారు. ఉదయశ్రీ పుస్తకాల ఖర్చులు బీజేపీ తరపున అందిస్తామని లక్ష్మణ్ హామీ ఇచ్చారు. అనంతరం కళాశాలలోనే 15వేల చెక్కును ఉదయశ్రీకి అందిం చారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్రిస్తుందని, దీనికితోడు ఇతర పార్టీలపై ఎదురుదాడికి దిగుతుందని ఆయన విమర్శిం చారు. ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిపై ఉందని, వెంటనే రాష్ట్రపతికి నివేదిక పంపించాలని డిమాండ్ చేశారు.

మూడో పెళ్లికి సిద్ధమైన తండ్రి

- వాటర్ ట్యాంక్ ఎక్కి కొడుకు నిరసన

సిరిసిల్ల, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : మూడో పెళ్లికి సిద్ధమైన తండ్రికి వ్యతిరేకంగా ఓ బాలుడు వాటర్ ట్యాంక్ పైకెక్కి ఆందోళనకు దిగాడు. ఎట్టకేలకు వాటర్ ట్యాంక్ పై నుంచి బాలుడి కిందకు దిగాడు. బాలుడు వాటర్ ట్యాంక్ పైకి ఎక్కాడని తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని అతనికి నచ్చజెప్పారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాలుడు కిందకు దిగాడు. ఈ ఘటన సిరిసిల్ల జిల్లా విద్యానగర్‌లో జరిగింది. వివరాల్లోకి వెళితే.. సిరిసిల్ల జిల్లా విద్యానగర్‌కు చెందిన రామచంద్రం మూడో పెళ్లికి సిద్ధమయ్యాడు. తండ్రి చర్యను నిరసిస్తూ తనయుడు సందీప్ వాటర్ ట్యాంక్ పైకెక్కి నిరసన వ్యక్తం చేశాడు. తండ్రి మూడో పెళ్లి చేసుకుంటే తన చెల్లి బతుకు అన్యాయం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రామచంద్రం ఓ మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవల వల్ల ఆమె అతని వదలిపెట్టి వెళ్లింది. తర్వాత అతను మొదటి భార్యతో ఉంటున్నాడు. అయితే కొంతకాలంగా సిద్దిపేట జిల్లా దుబ్బాకకు చెందిన వేరొక మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఆ మహిళను పెళ్లి చేసుకోవడా నికి సిద్ధమయ్యాడు. అంతేకాకుండా తన పేరు మీద ఉన్న ఆస్తిని ఆ మహిళలకు ఇచ్చేందుకు రామచ ంద్రం సిద్ధపడుతున్నక్రమంలో మొదటి భార్య కనకవ్వ, కుమారుడు సందీప్, కూతురు సంధ్య ఆందోళన కొనసాగిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తండ్రి పేరు మీద ఆస్తిని తమకు ఇప్పించాలని కోరుతున్నారు. అతను చేసే పనులతో తమ పరువు పోతుందని, నష్టం జరుగుతుందని అంటున్నారు. భార్య, కుటుంబాన్ని మరిచిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలోనే రామచంద్రంపై కేసు నమోదు అయింది. మరోసారి అతనికి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.



సామియా అర్జూతో పాక్ క్రికెటర్ పెళ్లి

హైదరాబాద్,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ హసన్ అలీ.. భారత్‌కు చెందిన ఏరోనాటికల్ ఇంజినీర్ సామియా ఆర్జూను పెళ్లి చేసుకున్నాడు. దుబాయ్‌లోని అట్లాంటిస్ హోటల్ లో నిఖా వేడుకను ఘనంగా నిర్వహించారు. కేవలం కుటుంబ సభ్యులు, స్నేహితులు మాత్రమే ఈ పెళ్లి వేడుకకు హాజరయ్యారు. ముస్లిం సాంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఇండియాలో పుట్టి పెరిగిన సామియా ఆర్జూ ప్రస్తు తం దుబాయ్‌లో ఉంటోంది. పైలట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఆమె కొన్నాళ్ల క్రితం అలీకి పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారి.. పెళ్లికి దారితీ సింది. పెళ్లి దుస్తుల్లో ఇద్దరూ మెరిసిపోయారు. బ్లాక్ షేర్వానీలో హసన్, రెడ్ అండ్ గోల్డ్ డ్రెస్సులో ఆర్జూ ఆకట్టుకున్నారు. ఇద్దరూ ప్రీ వెడ్డింగ్ ఫోటోషూట్‌ను బుర్జ్ ఖలీఫా ముందు జరిపారు. వలీమా కూడా దుబాయ్‌లోనే నిర్వహించనున్నారు.

సౌదీ మహిళలు నేరుగా పాస్‌పోర్టు పొందొచ్చు

మరో సంస్కరణకు సర్కార్ శ్రీకారం

న్యూఢిల్లీ,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): సౌదీలో మహిళల పట్ల నిబంధన లు తీవ్రంగా ఉంటాయి. అయితే వాటిని ఆ ప్రభుత్వం మెల్లమెల్లగా తగ్గిస్తూ వస్తోంది. మహిళా సాధికారత, వారి హక్కుల కోసం సంస్కరణలు తీసుకువస్తోంది. పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. 21 ఏళ్లు నిండిన మహిళలు పురుషు ల అనుమతి లేకుండానే పాస్ పోర్టు పొందేందుకు అవకాశం కల్పించింది. తాజాగా వారు ఎటువంటి ఆంక్షలు లేకుండా విదేశాలకు కూడా వెళ్లేందుకు కొత్త చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఇప్పటి వరకు ప్రపం చంలో ఎక్కడా లేనంతగా సౌదీలో మహిళలపై ఆంక్షలు ఉండేవి. గార్డియన్‌షిప్ చట్టం ప్రకారం.. మహిళలు చదువుకోవాలన్నా, ప్రయాణాలు చేయాలన్నా తండ్రి, భర్త లేదా సోదరుడి నుంచి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఈ చట్టంలో సంస్కరణలు తీసుకురావడం ప్రారంభించారు. ఆంక్షలన్నింటిని ఎత్తివేస్తూ నిర్ణ యం తీసుకున్నారు. గతేడాది నుం చి మహిళలు డ్రైవింగ్ చేసేందుకు కూడా ఆంక్షలు ఎత్తివేసింది. ఇప్పుడు మహిళలు విదేశీ ప్రయాణం చేయడానికి వీలుగా కొత్త చట్టం తీసుకువచ్చారు. దీంతో సౌదీ మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సిసి కెమెరాలతో భద్రతకు పెద్దపీట: ఎంపి

నాగర్ కర్నూలు,ఆగస్ట్22 (ఆర్ఎన్ఎ): సిసి కెమెరాలతో గ్రామాల్లో రక్షణ చర్యలు సులువు కాగలవని ఎంపి రాములు అన్నారు. నేరాల నియంత్రణలో ఇవి బాగా దోహదపడతాయని అన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో పోలీసులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన 20సీసీ టీవీ కెమెరాలను నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు జరిగినా సీసీ కెమెరాలు బందిస్తాయని, చెడు ఘటనలు, దొంగతనాలు జరగకుండా ఇవి గ్రామాన్ని పదిలపరుస్తాయని, గ్రామానికి మూడో కన్నుగా కెమెరాలు పని చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మెంబరు ఆచారి, జడ్పీటీసీ మెంబరు పోతుగంటి భరత్ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బుసలు కొట్టిన ర్యాగింగ్ భూతం

జూనియర్ విద్యార్థులకు గుండుకొట్టించిన సీనియర్లు

లక్నో,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ఉత్తర్ ప్రదేశ్‌లో ర్యాగింగ్ భూతం బసలు కొట్టింది. ర్యాగింగ్ నిరోధానికి కఠిన చట్టాలు అమలు చేస్తున్నప్పటికీ అవేవీ పట్టించుకోకుండా సీనియర్ వైద్య విద్యార్థులు రెచ్చిపోయారు. సైఫాయ్‌లోని వైద్య విశ్వవిద్యా లయంలో సీనియర్ విద్యార్థులు ఓవరాక్షన్ చేశారు. కొత్తగా చేరిన మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులతో దారుణంగా ప్రవర్తించారు. గుండు కొట్టించు కుని తమకు సెల్యూట్ చేయాలని సీనియర్లు ఆదేశించారు. తెల్లటి వస్త్రాలు ధరించాలని, కళాశాలకు వచ్చేటప్పుడు ఒకే లైన్‌లో రావాలన్నారు. దీంతో సుమారు 150 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు గుండ్లు కొట్టించుకున్నారు. సీనియర్లకు సెల్యూట్ చేస్తున్నప్పటి సన్నివేశాలను వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అవి వైరల్ అయ్యాయి. దీంతో యూనివర్సిటీ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం కావడంతో డీన్ రాజ్ కుమార్ స్పందించారు.

. హైదరాబాద్ ఇఎస్ఐ ఆస్పత్రిలో కొత్త ఓపిడి బ్లాక్‌కు శంకుస్థాపన,మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర కార్మిక శాఖ మంత్రి గంగ్వార్, చిత్రంలో మంత్రి కిషన్ రెడ్డి, మాజీకేంద్రమంత్రి దత్తాత్రేయ, రాష్ట్రమంత్రి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

మీ చెల్లినడుగు.. బీజేపీ ఎక్కడుందో తెలుస్తోంది

- జేపీ నడ్డా ఎవరో తెలియదనటం కేటీఆర్‌కే చెల్లుతుంది
- ఎన్నోసార్లు ఢిల్లీలో ఎంపీలతో కలిసి నడ్డాను కలవలేదా?
- 2023లో తెలంగాణలో అధికారంలోకి రావటమే తమ టార్గెట్
- హైదరాబాద్‌ను యూటీ వార్తలు అవాస్తవమే
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు సోషల్ మీడియాలో జరగవు
- అమరావతి కేంద్ర పరిధిలోని అంశం కాదు
- రాజధాని ఎక్కడ కట్టుకోవాలనేది వారిష్టం
- ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఈఎస్ఐ రోగులకు సేవలందిస్తోంది
- ఎస్ఐ ఆసుపత్రికి నిధులు కొరత లేకుండా చూస్తాం
- కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి
- మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని ప్రారంభించిన కేంద్ర మంత్రులు

హైదరాబాద్, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : బీజేపీ తెలంగాణలో ఎక్కడుంది అని కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉ ందని, స్వయంగా తన చెల్లి కవితను అడిగితే బీజేపీ ఎక్కడుందో తెలుస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సనత్‌నగర్ ఈఎస్ఐలో మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని కేంద్ర మంత్రులు సంతోష్ గంగ్వార్, కిషన్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, కేంద్ర మాజీమంత్రి దత్తాత్రేయ పాల్గొన్నారు. వెయ్యి కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజ్, ఆసుపత్రిని నిర్మించగా.. రూ.150 కోట్లతో ఓపీడీ బ్లాక్‌కు కూడా కేంద్ర మంత్రులు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కార్మిక లోకానికి అంకితం చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. పేద విద్యార్థులకు సనత్ నగర్ మెడికల్ కళాశాలలో సీట్లు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఈఎస్ఐ రోగులకు సేవలందిస్తోం దన్నారు. ఎస్ఐ ఆసుపత్రికి నిధులు కొరత లేకుండా చూస్తామన్నారు. కార్మికులు, ప్రజల ఆరోగ్య విషయంలో ప్రధాని మోదీ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. తెలంగాణకు కేంద్రం ఎయిమ్స్ కళాశాలను మంజూరు చేసిందని.. మహిళలకు మెటర్నటీ సెలవులను 12నుంచి 26వారాలకు పెంచిందని కిషన్‌రెడ్డి తెలిపారు. వివిధ ప్రాంతాల్లో భూమి సమస్య వలన ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యమవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భూమిని ఈఎస్ఐకు అప్పగిస్తే... వెంటనే ఆసుపత్రుల నిర్మాణం మెదలు పెడతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కలసి పని చేసి ఈఎస్ఐ ఆసుప త్రిని తీర్చిదిద్దాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్, టీఆర్ఎస్ నేతల తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీజేపీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణలో బీజేపీ ఎక్కడుందో మీ చెల్లి కవితను అడిగితే చెప్తోందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఏడు ఎంపీ స్థానాల్లో టీఆర్ఎస్ ఓడిపోవడంతో టీఆర్ఎస్ నేతలకు మతి భ్రమించిందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌లా తాము అహంపూరిత వ్యాఖ్యలు చేయబోమన్నారు. జేపీ నడ్డా ఎవరో తెలియదనటం కేటీఆర్‌కే చెల్లిందన్నారు. ఎన్నోసార్లు ఢిల్లీలో ఎంపీలతో కలిసి కేటీఆర్ నడ్డాను కలవలేదా? అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడం ఖాయం అని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2023లో తెలంగాణలో అధికారంలోకి రావటమే తమ టార్గెట్ అని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారంటూ వస్తున్న వార్తలను కేంద్ర మంత్రి ఖండించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు సోషల్ మీడియాలో జరగవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇదే సమయంలో ఏపీ రాజధాని మార్పుపై కిషన్ రెడ్డి స్పందించారు. ఏపీ రాజధాని అమరావతి కేంద్రం పరిధిలోని అంశం కాదని స్పష్టం చేశారు. రాజధాని ఎక్కడ కట్టుకోవాలనేది వారి ఇష్టం మీద ఆధారపడి ఉంటుందన్నారు.

గివ్ట్‌గా ఇస్తానంటే.. తెలంగాణ ప్రభుత్వం తీసుకోలేదు – దత్తాత్రేయ

తాను కేంద్రమంత్రిగా ఉ న్నప్పుడు ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేశానని మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. సనత్‌నగర్ మెడికల్ కళాశాలను గిఫ్ట్‌గా ఇస్తానంటే.. తెలంగాణ ప్రభుత్వం తీసుకోలేదన్నారు. కేంద్రం చొరవతో ఈఎస్ఐ మెడికల్ కళాశాల పూర్తి చేశామన్నారు. సనత్‌నగర్ ఆస్పత్రి దేశంలోనే నెంబర్ వన్ మెడికల్ కళాశాల అవుతుందని దత్తాత్రేయ స్పష్టం చేశారు

నిండుకుండల్లా జలాశయాలు

వరద ఉధృతితో ప్రాజెక్టుల్లోకి భారీగా నీరు

జూరాల, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు జలకళ

హైదరాబాద్,ఆగస్ట్22 (ఆర్ ఎన్ఎ): విస్తారంగా కురుస్తున్న వర్షాల కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న జలాశయాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గోదావరి, కృష్ణా బేసిన్‌లలోని ప్రాజెక్టులు నిండు కుండను తలపిస్తున్నాయి. పలు ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుం డడంతో అధికారులు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసా గుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు కృష్ణా పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద కొనసా గుతోంది. శ్రీశైలం,సాగర్ జలాశయాలు,జూరాల కూడా నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో పాటు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జలాశయాలకు వరద పోటెత్తుతోంది. నిర్మల్ జిల్లా గ్డదెన్నవాగు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం చేరుకుంది. కొమురం భీం ప్రాజెక్టుకు ఇటీవల వరద ప్రవాహం పెరగడంతో పూర్తిస్థాయి నీటికి చేరుకుందిఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. జిల్లాలోని ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం భారీగా నమోదవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుకుంది. అటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. పాలెం వాగు ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది.

తెలంగాణలో అధికారమే తమ లక్ష్యం

కేవలం మున్సిపల్ ఎన్నికల కోసమే పోరాడడం లేదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): తమ పార్టీ లక్ష్యం మున్సిపల్ ఎన్నికలు కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. 2023లో తెలంగాణలో అధికారంలోకి రావడమే భాజపా లక్ష్యమన్నారు. కేవలం మున్సిపల్ ఎన్ఇకల కోసమే బిజెఇ పోరాడదన్నారు. తమకు దీర్ఘకాలిక లక్ష్యాలు ఉ న్నాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడం ఖాయం అని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2023లో తెలంగాణలో అధికారంలోకి రావటమే తమ టా÷-గ్ం÷ట్ అని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారంటూ వస్తున్న వార్తలను కేంద్ర మంత్రి ఖండించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు సోషల్ మీడియాలో జరగవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇదే సమయంలో ఏపీ రాజధాని మార్పుపై కిషన్ రెడ్డి స్పందించారు. ఏపీ రాజధాని అమరావతి కేంద్రం పరిధిలోని అంశం కాదని స్పష్టం చేశారు. రాజధాని ఎక్కడ కట్టుకోవాలనేది వారి ఇష్టం మీద ఆధారపడి ఉంటుందన్నారు. నవ్యాంధ్ర రాజధాని మార్పుపై చర్చ నడుస్తున్న సమయంలో ఈ అంశంపై కిషన్‌రెడ్డి స్పందించారు. ఏపీ రాజధాని మార్పుపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశం కేంద్రం పరిధిలోకి రాదని పేర్కొన్నారు. అలాగే హైదరాబాద్ దేశానికి రెండో రాజధాని అంటూ వస్తున్న వార్తల్లో కూడా వాస్తవం లేదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో సనత్‌నగర్ ఈఎస్ఐసీలో రూ.150 కోట్లతో కొత్త బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆరోగ్యశ్రీ మంచి కార్యక్రమం అయితే ధర్నాలు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో భాజపా లేకపోతే కవిత ఎలా ఓడిపోయారు? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా ఎవరో తెలియదనడం మంచి సంస్కృతి కాదన్నారు. నడ్డా ఎవరో తెలియదనడం కేటీఆర్ అహంకార వైఖరికి నిదర్శనమని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

ఏపీ వార్తలు

టీడీపీ సీనియర్ నేత బ్రహ్మయ్య మృతి

– గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి
– రాజంపేట నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యే

కడప,అగస్టు22(ఆర్ఎన్ఎ): తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య కన్నుమూశారు. మంగళవారం అర్ధరాత్రి ఆయన తీవ్ర అస్వస్థతకు గుయ్యారు. దీంతో ఆయనను చికిత్స కోసం కుటుంబసభ్యులు హుటాహుటీన స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్‌కు తరలించాలని అక్కడ వైద్యులు సూచించారు. దీంతో పసుపులేటి బ్రహ్మయ్యను అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ శివార్లలోని ఓ ఆసుపత్రికి బ్రహ్మయ్యను తరలించగా, అప్పటికే ఆయన కన్నుమూసినట్టు వైద్య వర్గాలు వెల్లడించాయి. ఆయన మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. బ్రహ్మయ్య మృతి పట్ల టీడీపీ నేతలు, శ్రేణులు సంతాపాన్ని వెలిబుచ్చాయి. ఈ ఏడాదిలో ఫిబ్రవరిలోనే బ్రహ్మయ్య తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన రాజంపేట పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ఆయనకు గుండెపోటు రావడంతో హుటాహుటిన రమేష్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స అనంతరం ఆయన కోలుకున్నారు. కడప జిల్లాకు చెందిన బ్రహ్మయ్య కొంతకాలంగా రాజకీయంగా తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఇటీవల ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ సీటును ఆయన ఆశించారు.

కాగా, 1994 ఎన్నికల్లో తొలిసారిగా రాజంపేట నుంచి టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999 ఎన్నికల్లోనూ రెండోసారి గెలిచి, చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు. 2004 ఎన్నికల్లో మూడోసారి పోటీచేసి ఓటమి చవిచూశారు. కడప జిల్లా రాజంపేటలో 1956 జనవరి 13న జన్మించిన బ్రహ్మయ్య బీకాం పూర్తిచేసి, ఓ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలో బిజినెస్ మేనేజర్‌గా చేరి ఆ సంస్థకు రీజినల్ మేనేజర్‌గా పనిచేశారు. ఆ సంస్థలో సేవలకు ఆయన నాటి రాష్ట్రపతి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ చేతుల మీదుగా సేవా రత్న అవార్డును అందుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారు.

బ్రహ్మయ్య మృతిపట్ల టిడిపి దిగ్భ్రాంతి

చంద్రబాబు–లోకేశ్‌ల సంతాపం

అమరావతి,ఆగస్ట్22 (ఆర్ఎన్ఎ): తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య మృతిపట్ల టిడిపి సంతాపం ప్రకటించింది. మంగళవారం రాత్రి గుండెపోటుతో ఆయన కన్నుమూశారు. బ్రహ్మయ్య మరణంపై టిడిపి అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బ్రహ్మయ్య పార్టీకి చాలా సేవ చేశారని చంద్రబాబు తెలిపారు.

ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా బ్రహ్మయ్య కుటుంబానికి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరోవైపు టిడిపి నేత నారా లోకేశ్ బ్రహ్మయ్య మరణం పై స్పందిస్తూ.. ' టిడిపి నేత పసుపులేటి బ్రహ్మయ్య గారి మరణం పార్టీకి తీరనిలోటు. అంకితభావంతో పార్టీ పటిష్టతకు ఆయన ఎంతగానో కృషిచేశారు. మాజీ మంత్రిగా కూడా ప్రజలకు మరపురాని సేవలు అందించారు. బ్రహ్మయ్యగారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను ' అని ట్వీట్ చేశారు.

రాజధాని తరలింపు వార్తల్లో నిజంలేదు

– బొత్స ఎక్కడా రాజధాని తరలిస్తారని చెప్పలేదు
– ఉద్దేశపూర్వకంగా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
– బీజేపీ పచ్చ పుష్పాలతో నిండిపోయింది
– పార్టీ నాయకత్వం పచ్చ పుష్పాలతో జాగ్రత్తగా ఉండాలి
– కృష్ణానదికి వరదలు సృష్టించడం మానవులకు సాధ్యమవుతుందా?
– జగన్‌పై హిందువు వ్యతిరేక ముద్ర వేసేందుకు కుట్ర
– వైసీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు

అమరావతి, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : ఏపీ రాజధానినిన అమరావతి నుండి వేరే ప్రాంతానికి తరలింపు అంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే అంబటి రాంబాబు స్పష్టం చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రాజధానిని తరలిస్తారని జరుగుతోన్న ప్రచారంలో నిజం లేదని తేల్చారు. మంత్రి బొత్స ఎక్కడా రాజధానిని తరలిస్తారని చెప్పలేదని, కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అమరావతిలో రాజధాని నిర్మాణం చేయడం సరికాదని శివరామకృష్ణ కమిటీ చెప్పిందని, అయినా వినకుండా చంద్రబాబు అమరావతిలో రాజధాని నిర్మాణం చేశారన్న విషయాన్ని మాత్రమే మంత్రి బొత్స ప్రస్తావించారని అన్నారు.

రాజధాని వివాదం ఏం లేదని.. అమరావతిని మారేయబోతున్నట్లు ఇష్టం వచ్చినట్లు కథనాలు రాయడం సరికాదని అన్నారు. మంత్రి ఎక్కడైనా అమరావతిని మారుస్తున్నామని, తరలిస్తున్నారని చెప్పారా అంటూ అంబటి ప్రశ్నించారు. అమరావతి గురించి మేనిఫెస్టోలో చెప్పాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. అమరావతిపై బయట జరుగుతున్న ప్రచారం నమ్మొద్దని ఏవైనా విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే స్పష్టంగా చెబుతామని ఆయన అన్నారు. వరదల్లో ఇల్లు మునిగి పోతుందని తెలిసే చంద్రబాబు హైదరాబాద్ పారిపోయారని అన్నారు. నాగార్జునసాగర్ గేట్లు మూసేసిన తర్వాతనే విజయవాడకు తిరిగొచ్చారని ఎద్దేవా చేశారు. బాబు ధోరణి చూస్తుంటే వరదలతోనూ సానుభూతి పొందాలన్నట్లుగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేయి నొప్పి వల్లే ఆయన హైదరాబాద్ వెళ్లినట్టు చెప్తున్నారు. ఇక్కడ డాక్టర్లు లేరా.. చేయినొప్పికే అక్కడిదాకా వెళ్లాలా అని ప్రశ్నించారు. బాబు హైదరాబాద్ వెళితే మరి లోకేష్ ఎక్కడికి వెళ్లారని అంబటి ప్రశ్నించారు. నదీగర్భంలో ఉంటూ ఇల్లు ముంచేశారంటూ చంద్రబాబు మాట్లాడుతున్నారని, పేపర్లలో రాయించు కుంటున్నారని, కృష్ణానదికి వరదలు సృష్టించడం మానవులకు సాధ్యమవుతుందా అని అన్నారు. అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని టీడీపీ హయాంలో దేవినేని ఉమా ప్రకటించారు కదా.. మరేమైందని ప్రశ్నించారు. ఎన్ని కూల్చేశారు.. ఏ అక్రమ కట్టడానికైతే టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నోటీసులు ఇస్తామన్నారో.. ఇప్పుడు అదే ఇంట్లో చంద్రబాబు ఉన్నారని అన్నారు. అమెరికాలో జ్యోతి ప్రజ్వలన చేయలేదని సీఎం జగన్ మోహన్‌రెడ్డిని హిందూ వ్యతిరేకి అంటూన్నారని, వాస్తవాలు తెలుసుకోకుండా అనత్యాలు మాట్లాడ్డం నేరమన్నారు. అక్కడ ఎలక్ట్రానిక్ పరికరం ద్వారా జ్యోతిని వెలిగిస్తారని, ఆయనా అదే చేశారని, కమల వనంలో చేరిన పచ్చ పుష్పాలు సీఎం జగన్‌పై విమర్శలు చేస్తున్నారని బొత్స విమర్శించారు.

కృష్ణా వరదనీరు మనిషి సృష్టించినవే!

– చంద్రబాబు ఇంటిని కూల్చాలని కుట్రచేశారు
– టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

గుంటూరు, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : రాజకీయంగా లబ్ధి పొందాలనే లక్ష్యంతోనే వైసీపీనేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటికి వరద ముప్పుపేరుతో ఇంటిని కూల్చాలని కుట్ర చేశారని టీడీపి ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. జిల్లాకు వచ్చిన వరదలు మనిషి సృష్టించినవేనని అన్నారు. బుధవారం రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో వరద బాధితులను పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు, వంట సామగ్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ సామర్థ్యం తెలియని ఇరిగేషన్ మంత్రి పర్యవేక్షణలో పై నుంచి వరద పైసరైన అంచనా వేయలేక పాయారని అన్నారు. ఎప్పుడెప్పుడువిడతల వారీగా నీటిని వదలాలో కూడా తెలియకుండా, పర్యవేక్షణ సరిగ్గా చేయని కారణంగానే ఈ వరదలు వచ్చాయని అన్నారు. చంద్రబాబునాయుడు ఇల్లు కూల్చాలన్న దురాలోచనతో వరదను క్రియేట్‌చేశారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద వరదనీటిని ఆపడం దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వరదలతో గ్రామాలన్నీ ముంపునకు గురయి పంట నష్టం జరుగుతుంటే సీఎం జగన్మోహన్‌రెడ్డి మాత్రం కుటుంబంతో కలిసి విదేశాల్లో విహార యాత్రకు వెళ్లడం బాధాకరమని అన్నారు. గతంలో ఇలాంటి విపత్తులు ఎన్ని వచ్చినా తెలుగుదేశం ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పర్యవేక్షణ చేసిందన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తం చేశారని గుర్తుచేశారు. కృష్ణానదిలోకి భారీగా వరద నీరు వస్తుంటే సముద్రంలోకి పంపేశారు తప్పిస్తే పంట కాలువలకు నీళ్లు వదిలి రైతాంగాన్నిఆదుకోలేకపోయారని ఆయన విమర్శించారు. వరదల్లో ముంపునకు గురైన ప్రాంతాల్లో రైతులను, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు.

రాజధాని మార్పు తుగ్లక్ చర్య: రామకృష్ణ

అమరావతి,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): రాజధానిని మార్చడం అంటే... తుగ్లక్ చర్యేనని సీపీఐ కార్యదర్శి రామకృష్ణ అభిప్రాయపడ్డారు. ఇప్పటికప్ఇపుడు రాజధాని మార్చడం అవసరమా అని అన్నారు. ఎన్నో కట్టడాలు సాగి అంతా సవ్యంగా సగుతున్న వేళ ఇలాంటి చర్యలు సరికావన్నారు. మంత్రి పెద్దిరెడ్డిని రామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇసుక కొరతపై ఫిర్యాదు చేశారు. అలాగే ఇసుక ధరలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇసుక కొరతతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అలాగే ఇసుక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సీఎం రాష్ట్రంలో లేనప్పుడు రాజధానిపై మంత్రి బొత్స వ్యాఖ్యలు సరికాదన్నారు. జగన్ రాజధానిని మార్చే ప్రయత్నం చేస్తారని అనుకోవడంలేదని వ్యాఖ్యానించారు. ఇది సరైన చర్య కాబోదన్నారు.

రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు వల?

మోసగాళ్లపై పోలీసుల కన్ను

అనంతపురం,ఆగస్ట్22 (ఆర్ఎన్ఎ): రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఓ ముఠా జిల్లాలో నిరుద్యోగులకు గాలం వేస్తోంది. రైల్వేలో పొరుగు సేవల కింద ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ.లక్షలు వసూలు చేస్తోంది. గతంలో రైల్వే శాఖలో గుత్తేదారుడికి కింద పారిశుద్ధ్య కార్మికులుగా పని చేయడానికి రూ.10 వేలు నుంచి రూ.లక్ష దాకా వసూలు చేసినట్లు ఇటీవల ఆరోపణలు వచ్చాయి. డివిజన్‌లోని ఓ రైల్వే స్టేషన్‌లో ఈ వ్యవహారంపై విజిలెన్సు అధికారుల విచారణ సాగుతోంది. తాజాగా ఓ ముఠా గుంతకల్లు డివిజన్‌లో కంప్యూటర్ ఆపరేటర్, క్లర్క్ ఉద్యోగాలు ఇప్పిస్తామని బయలు దేరింది. ముఠా సభ్యులు నేరుగా కాకుండా మధ్యవర్తుల ద్వారా నిరుద్యోగులకు ఎర వేస్తున్నారు. రూ.3 లక్షలు చెల్లిస్తే చాలు ప్రతినెలా రూ.40 వేలు జీతం చేతికి అందుతుందని దళారులు చెబుతున్నారు. మంచి ఉద్యోగమని భావించిన ముదిగుబ్బకు చెందిన 10 మంది నిరుద్యోగులు ఒక్కొక్కరు రూ.3 లక్షల చొప్పున నగదు సిద్ధం చేసుకున్నారు. అయితే ఉద్యోగాల విషయమై రైల్వే అధికారులతో ఆరా తీయగా.. ఎక్కడా కంప్యూటర్ ఆపరేటర్లు, క్లర్క్ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని చెప్పడంతో నిరుద్యోగుల్లో ఒకరిద్దరు తమ ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు సమాచారం. ఇలా ఉద్యోగాల ఎర వేస్తున్న ముఠా కోసం పోలీసులు కన్నేశారు.

పిచ్చికుక్కదాడి: బాలిక పరిస్తితి విషమం

కాకినాడ,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): ఇద్దరిపై పిచ్చి కుక్క దాడి చేసిన ఘటనలో చిన్నారికి తీవ్ర గాయాలైన వైనం బుధవారం తూర్పు గోదావరి జిల్లా వట్టిగెడ్డ గ్రామంలో చోటు చేసుకుంది. రాజవొమ్మంగి మండలంలోని తంటికొండ పంచాయితీ, వట్టిగెడ్డ గ్రామానికి చెందిన గ్రేస్ పుష్ప (5), పోలిపర్తి అచయ్య నాయుడు (38) వీధి బయట ఉండగా, పిచ్చికుక్క వారిద్దరిపై ఆకస్మికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గ్రేస్ పుష్ప ను కింద పడవేసి మొహం పై దారుణంగా గాయపరిచింది. గమనించిన స్థానికులు పిచ్చి కుక్కను తరిమి, తరిమి చంపివేశారు. గాయపడిన ఇద్దరినీ హుటాహుటిన రాజవొమ్మంగి పిహెచ్‌సి కి తరలించారు. బాలికకు మొహం పై తీవ్రగాయం అవడంతో పాటు ఎక్కువగా రక్తస్రావం జరగడంతో బాలిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, వెంటనే అత్యవసర వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు.

నిధులపై ఆంక్షలు తొలగితేనే అభివృద్ధి

మున్సిపల్ ప్రత్యేకాధికారికి ఎమ్మెల్యే వినతి

ఏలూరు,ఆగస్ట్22 (ఆర్ఎన్ఎ): పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో మున్సిపల్ నిధులపై ఆంక్షలు ఉండటంతో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని, నిధుల పై ఆంక్షలు వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్న పోలవరం భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ ఎస్.కరుణ కుమారిని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మున్సిపల్ కార్యాలయంలో కలిశారు. పట్నంలో గత అయిదు సంవత్సరాల్లో ఎన్టీఆర్ కళాక్షేత్రం రామగుండం పార్క్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం పనులు 90 శాతం వరకు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడానికి నిధుల కొరత లేకుండా చేయాలని కోరారు. కరుణ కుమారి స్పందిస్తూ.. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. డిప్యూటీ కలెక్టర్ ఎస్.కరుణ కుమారి ని కలిసిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ వల్లభ నారాయణ మూర్తి, పలువురు తాజా కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.సత్యనారాయణ లు ఉన్నారు. పట్టణంలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. వైసిపి నేతలు ప్రత్యేక అధికారి కలిశారు. వైసిపి బృందానికి చందక సత్తిబాబు నాయకత్వం వహించారు.

జగన్ బాహుబలి, గౌతంరెడ్డి సైరా నరసింహారెడ్డి

– వీరే రాష్ట్రానికి మంచి పారిశ్రామిక పాలసీలు తీసుకువస్తారు
– రాష్ట్రంలో 300ఎంఎస్ఎం పార్కులు ఏర్పాటు చేస్తున్నాం
– పారిశ్రామిక వేత్తల సదస్సులో ఏపీఐఐసీ చైర్మన్ రోజా

నెల్లూరు, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : ముఖ్యమంత్రి జగన్ బాహుబలి లాంటి వారని, మంత్రి గౌతంరెడ్డి సైరా నరసింహారెడ్డి లాంటి వారని ఏపీఐఐసీ చైర్మన్ రోజా అన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన రోజా మాట్లాడుతూవీరిద్దరూ పెద్ద పారిశ్రామివేత్తలని, వీరే రాష్ట్రానికి మంచి పారిశ్రామిక పాలసీలు తీసుకువస్తారని ఆమె అన్నారు. నిర్ణీత సమయంలో పారిశ్రామిక వేత్తలకు అనుమతులు ఇస్తామని, పైసా లంచము ఇవ్వకుండా అనుమతులు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 300 ఎంఎస్ఎం పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, 33 పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేశామని, స్థానికుల ఉద్యోగాల విషయమై ప్రతి చోట ఫిర్యాదు లు వస్తున్నాయన్నారు. దీనిపై పారిశ్రామిక వేత్తలు స్పందించాలని అన్నారు. ఇక గత ప్రభుత్వ పెద్దలు ఒక్కో పరిశ్రమకు ఒక్కో రకమైన పాలసీ ఇచ్చి రాష్ట్ర ఖజానాకు గండి కొట్టారని రోజా ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాక ముందే పరిశ్రమలు తరలి పోతున్నాయని అరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు. పరిశ్రమలకి గత ప్రభుత్వం అధిక రాయితీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రతి మూడు నెలలకి ఓసారి పారిశ్రామికవేత్తలని కలిసి సమస్యలు తెలుసుకుంటామని హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, కొత్త ఇండస్ట్రీరిల్ పాలసీని తీసుకువస్తామని రోజా అన్నారు.

ప్రమాద సమయంలో..

కారు నడిపింది నేనే

– సీటు బెల్ట్ పెట్టుకోవటంవల్ల ఎలాంటి ప్రమాదం జరగలేదు
– ట్వీటర్‌లో సినీనటుడు రాజ్ తరుణ్

హైదరాబాద్, ఆగస్టు 22(ఆర్ఎన్ఎ) : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌కి వంద అడుగుల రహదారి మలుపువద్ద గతంలో ఒక కారు ఢీకొని నుజ్జునుజ్జయిన విషయం తెలిసిందే. ఈ కారులో ప్రయాణించింది సినీ హీరో రాజ్‌తరుణ్ అని పోలీసులు గుర్తించారు. కాగా కారు ప్రమాదం అనంతరం ఆయన అక్కడి నుండి వెళ్లిపోవడం సీసీ కెమెరాల్లో రికార్డైంది. రాజ్‌తరుణ్‌కి సంబంధించి సోషల్ మీడియాలో జోరుగా చర్చ నడుస్తున్న క్రమంలో ఆయన తన ట్విట్టర్ ద్వారా స్పందించాడు. ప్రమాదం జరిగిన తర్వాత నేను సేఫ్‌గా ఉన్నానా లేదా అని తెలుసుకోవడానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ తెలిపారు. గత మూడు నెలలుగా నార్సింగ్ సర్కిల్‌లో చాలా యాక్సిడెంట్స్ జరగుతూ వచ్చాయని, ఆ స్పాట్ నుండే నేను వస్తుండగా, హఠాత్తుగా వచ్చిన మలుపు గమనించక పోవడం వలన సడెన్‌గా కారు స్టీరింగ్‌ని కుడివైపుకి తిప్పానని రాజ్‌తరుణ్ అన్నారు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన గోడని ఢీకొందని, ఆ సమయంలో నా చెవులు బ్లాక్ అయ్యాయని, కళ్ళు బయర్లు కమ్మాయని, గుండె వేగం పెరిగిందని అన్నారు. సీటు బెల్ట్ పెట్టుకోవడం వలన నాకు ఎలాంటి ప్రమాదం జరగలేదని, హఠాత్ పరిణామంతో షాక్ కి గురైన నేను, తేరుకొని పరుగున నార్సింగ్ సర్కిల్ నుండి ఇంటికి చేరానని, .ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నానని ట్వీటర్‌లో తెలిపారు. కొద్ది రోజులలో నా పనులతో బిజీ అవుతానని, మీ ప్రేమకి నేను ధన్యుడిని అని పేర్కొంటూ రాజ్‌తరుణ్ ట్వీట్ చేశారు. ఇదిలాఉంటే ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రాజధానిగా తిరుపతిని ప్రకటించండి

– మాజీ ఎంపీ చింతా మోహన్

తిరుపతి, ఆగస్టు22 (ఆర్ఎన్ఎ) : ఏపీ రాజధానిగా తిరుపతిని ప్రకటించాలని మాజీ ఎంపీ చింతా మోహన్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సూచించారు. బుధవారం ఆయన తిరుపతిలో ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రాజధాని అమరావతి నుంచి దొనకొండకు మారనుందని.. దీనిపై కేంద్రంలోని పెద్దల నుంచి తనకు సమాచారముందని చెప్పారు. ఎలాంటి సౌకర్యాలూ లేని దొనకొండ కంటే తిరుపతి కొండ అయితే రాజధానికి బాగుంటుందని చింతా మోహన్ వ్యాఖ్యానించారు. రాజధాని మార్పుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రంతో మాట్లాడినట్లు తెలిసిందన్నారు. దొనకొండ విషయంలో తొందరపడొద్దని సీఎం జగన్‌కు ఆయన సూచించారు. అక్కడ జలవనరులు, రైల్వే, రవాణా సౌకర్యాలు లేవని చెప్పారు. తిరుపతి కాకుండా రాజధానిగా ఇంకా ఏ ప్రాంతమైనా నిలబడదన్నారు. తిరుపతిని రాజధాని చేయాలని 2013లోనే తాను నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ కు లేఖరాసినట్లు చింతా మోహన్ గుర్తు చేశారు.

కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ఒంగోలు,ఆగస్ట్22 (ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆధార్ ట్రస్ట్ నేతృత్వంలో పట్టణంలోని ఐడియల్ డిగ్రీ కళాశాల సమీపంలో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి బుధవారం ప్రారంభించారు. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. ఆధార్ ట్రస్ట్ ఇస్తున్న శిక్షణను వినియోగపరచుకోవాలని కోరారు. ఎపి ఎస్ఎస్‌డిసి జిల్లా మేనేజర్ మీరావలి మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను నిరుద్యోగ యువత సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గోపాల్, డైరెక్టర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పిన లారీ: ఇద్దరుమృతి

ఒంగోలు,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం మెట్టబోడుతండాలో రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, 25 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే యర్రగొండపాలెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులందరు నర్సపాలెం, పెద్దగుడిపాడు వాసులుగా గుర్తించారు

వ్యవసాయ అభివృద్ధికి ప్రతిపాదనలు

పంటల కోసం నిర్దేశిత లక్ష్యాలు

కడప,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): జిల్లాలో ఈ ఏడాది జాతీయ ఆహార భద్రతా పథకం కింద అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు డ్వామా అధికారులు చెప్పారు. విత్తనశుద్ధి, పంట చుట్టూ కంచెలు వేయడం, అంతర్‌పంటలుగా కంది, ఆముదం వేయడం, జిప్సం వాడకం అనే అంశాలను విశదీకరించారు. పప్పుదినుసులను పండించేందుకు ఆత్మ వధ కం కింద ప్రోత్సహిస్తున్నట్లు- చెప్పారు. అమలయ్యే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే రైతులను ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ పనుల పరిశీలనకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. నిత్యం కరువుకాటకాలకు నిలయమైన రాయచోటి నియోజకవర్గంలో వర్షాధారంగానే పంటలు పండుతాయి. సాగునీటి వసతులు లేవు. కేవలం చిన్నచిన్న కుంటలు, చెరువుల కిందే పంటలు సాగు చేస్తారు. ఈ నేపథ్యంలో సంబేపల్లె, సుండుపల్లె మండలాలకు సాగునీరిందించే ఉద్దేశంతో సంబేపల్లె మండలంలో ఝరికోన ప్రాజెక్టును నిర్మించారు. ఝరికోన నుంచి పీలేరుకు నీటిని తరలిస్తే సంబేపల్లె మండల రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిసినా గతంలో గట్టిగా మాట్లాడలేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు సాగునీళ్లు లేక పొలాలు బీళ్ళుగా పెట్టు-కోవాల్సి వచ్చిందని రైతులు బాధ పడుతున్నారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎవరికి వారు రైతుల గురించి వట్టించుకోకపోవడంతో నష్టపోయామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మెనూ ప్రకారం అందని భోజనం

ధరల పెరుగుదలేకారణమంటున్న నిర్వాహకులు

కర్నూలు,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంచడానికి ప్రభుత్వం మధ్యాహ్నభోజన పథకం ప్రవేశపెట్టింది. అయితే నానాటికీ పెరుగుతున్న నిత్యావసరాల ధరల వల్ల విద్యార్థులకు నీళ్ల చారు,ఉడకని అన్నం పెట్టి ఏజెన్సీ నిర్వాహకులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు ఈ భోజనం తినలేక ఇళ్లకు వెళ్తున్నారు. అవకాశం లేని వారు కడుపు కాల్చుకుంటున్నారు. పాఠశాలల్లో బాలికలు ఈ భోజనం తినలేక సాయంత్రం వరకు పస్తులుండటంతో రక్తహీనత పెరిగిపోయి అనారోగ్యం బారిన పడుతున్నారని తేలింది. గతంలో కూడా వారానికి ఒక రోజు విద్యార్థులకు కిచిడి పెట్టాల ని, వారానికి రెండు రోజులు గుడ్లు ఇ వ్వాలని నిబంధన ఉండేది. గుడ్డు ధరలు పెరగడంతో భోజనం పథకాని ర్వాహకులు చేతులెత్తేసి, ప్రభుత్వమే గుడ్లను సరఫరా చేయాలని డిమాండు చేశారు.అయితే అధికారులు ఆ రేటుకు గుడ్డును సరఫరా చేయలేక వారానికి ఒకసారి గుడ్డు, అరటి పండు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మెనూను నిర్ణయించి ఆ ప్రకారంగా ఏ జెన్సీలు విద్యార్థులకు ఆహారం వడ్డించాలని విద్యాశాఖ ఆదేశించింది.కొత్త మెనూ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు జరిగేనా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. కొత్త మెనూ ప్ర కారం అమలైతే గతం కంటే కొంచెం నాణ్యమైన భోజనం పెట్టేందుకు అవకాశం ఉంది. అదీ.. అన్ని స్థాయిల్లో అ వినీతిని కట్టడి చేస్తూ అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించాల్సి ఉంది.

అమరావతిలో రాజధాని ఎక్కడ: అవంతి శ్రీనివాస్

అమరావతి,ఆగస్టు22 (ఆర్ఎన్ఎ): ఎపి రాజధాని అమరావతిపై మంత్రి బొత్స చేసిన వ్యాఖ్యలపై మరో మంత్రి అవంతి శ్రీనివాస్ స్పందించారు. బొత్స ఆయన పరిధిలోని విషయాలు చెప్పాని, రాజధానిని మారుస్తామని ఆయన ఎక్కడా చెప్పలేదని అన్నారు. రాజధానిపై సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. వరదల కారణంగా ప్రజలు ఇబ్బందిపడుతున్న సమయంలో రాజధాని అంశం అప్రస్తుతమని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, మళ్లీ కొత్త సమస్యలు సృష్టించుకోవడం మంచిది కాదని సూచించారు. ఐదేళ్లలో తాత్కాలిక సెక్రటేరియట్, అసెంబ్లీ తప్ప టిడిపి కట్టిందేంటి? తాము ఆపిందేంటి? అని ప్రశ్నించారు.

ఎయిడ్స్‌పై పెరుగుతున్న అవగాహన

చైతన్య కార్యక్రమాలతో తగ్గుతున్న కేసులు

విజయవాడ,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): యువత పెడదారిలో పడకుండా, ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ పై అవగాహన కలిగి వుండాలని జిల్లా వైద్యాధికారుల అన్నారు. ఎయిడ్స్ వంటి అంటువ్యాధులకు దూరంగా ఆరోయ రక్షణలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత సమసమాజ నిర్మాణాకి పాటుపడాలని, పెడదారిలో పడకుండా మంచి మార్గాలను ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎయిడ్స్‌పై అవగాహన పొంది ఈ వ్యాధి నిర్మూలనపై అవగాహనపొంది ఈ వ్యాధి నిర్మూల చేస్తున్నారని అన్నారు. మనదేశంలో కూడా ఎయిడ్స్‌పై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి నిర్మూలిస్తున్నారని అందుకు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ కృషి చేస్తునదరి అన్నారు. ముఖ్యంగా ట్రక్కు డ్రైవర్లు, కుటుంబంతో దూరంగా వుండే వారు, కొంత మంది కుటుంబాకి దూరంగా వుండి ఈ ఎయిడ్స్ మహమ్మారికి గురి అవుతున్నార తెలిపారు. అయితే ప్రస్తుతం ఎయిడ్స్ గణనియమై శాతం తగ్గిందని ఇందుకు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కృషి ఎంతో వుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమంచి ఎయిడ్స్ నిర్మూలకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రాక్రి వచ్చిందని లారీ డ్రైవర్ల కుటుంబాక దూరంగా వుండి అదుకోకుండా ఎయిడ్స్ బారిన పడి వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకొంటున్నారని వారు ఎయిడ్స్‌పై అవగాహన పొందాలన్నారు. ఈ విషయపై విస్తృత ప్రచారం గావించి అందులో అవగాహన కల్పించాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలిసీ తెలియక ఎయిడ్స్ బారిన పడి వారి ఆదరించి, గౌరవించాలని, ప్రభుత్వం కూడా వారికి ఎన్నో సంక్షేమ పథకాలను వర్తింపజేసింద అన్నారు. యువత ఎయిడ్స్ బారిన పడకుండా ఎయిడ్స్‌పై అవగాహన పొందాలని, మరో కారణంగా ఎయిడ్స్ బారిన పడి వారు, ఇతరులు ఎయిడ్స్ బారిన పడకుండా ప్రభుత్వఅవగాహన కార్యక్రమంలో పాల్గొని ఎయిడ్స్ వ్యాధి నిర్మూల చర్యలు తీసుకొనుటకు సహకరించాలన్నారు.

ప్రధాని పసల్ బీమాతో రైతులకు ఊరట

కడప,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): తాజాగా రాష్ట్ర ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించడం వల్ల రైతాంగంలో కొత్త ఆశలు చిగురించాయి. ప్రధాని పసల్ బీమాతో రైతులకు ఊరట కలిగించాలని అధికారులు కూడా ఆదేశించారు. జిల్లాలో మొదటి పంటగా వేరుశనగ సాగవుతోంది. ఆయా ప్రాంతాలను బట్టి రెండవ పంట కింద రకరకాల పంటలను సాగు చేస్తున్నారు. కేసీ కెనాల్ బెల్టు కింద వరి పంట రెండవ పంటగా ఉండగా మిగతా ప్రాంతాల్లో ప్రొద్దుతిరుగుడు, పసుపు వంటి ఇతర రకాల పంటలు సాగులో ఉన్నాయి. మొదట్లో ఒక పంటకే ఇన్సూరెన్స్ చెల్లించేవారు. రెండవ పంట సాగు వ్యవహారంలో వ్యవసాయ శాఖ, బ్యాంకర్లు ఏ పంటకు ప్రాధాన్యత ఇవ్వాలన్నదీ ఆయా ప్రాంతాల్లోని సాగును బట్టి బీమాను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయితే గతంలో పాలకులు, ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల రెండవ పంటకు ఇన్సూరెన్స్ అమలు కాలేదు. అయితే జిల్లాలో రెండవ పంటగా వరి పంటకు గుర్తింపు ఇచ్చారు. ఈ పంట సాగులో కేసీ కెనాల్ ఆయకట్టు-పరిధిలోని దువ్వూరు, మైదుకూరు, చాపాడు, ప్రొద్దుటూరు, ఖాజీపేట, రాజుపాళెం, కమలాపురం, వల్లూరు, చెన్నూరు, సిద్దవటం, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, ఒంటిమిట్ట ప్రాంతాలతో పాటు- బోర్లు, బావుల కింద కూడా ఈ పంట అధికంగా సాగవుతోంది. రెండవ పంటకు కూడా ఇన్సూరెన్స్ చెల్లించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్ణయించడంతో జిల్లా రైతాంగంలో కొత్త ఆశలు రేకెత్తాయి. ప్రధానంగా రెండు రకాల పంటలను సాగు చేసేందుకు రైతులను ప్రోత్సహించడానికే ఈ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. గత రెండు, మూడేళుగా జిల్లా రైతాంగం నష్టపోయినప్పటికీ కాస్తో, కుస్తో వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక భారీగా నష్టపోతున్నారు బీమా కల్పించి రైతులను రెండు కారులు పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జిల్లా రైతాంగానికి ఊరట కలిగించిందని అన్నారు.

అంతరాష్ట్ర దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

యాదాద్రి భువనగిరి,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): ఆరుగురు సభ్యుల అంతరాష్ట్ర దోపిడీ దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. భువనగిరి ఎస్‌వోటీ పోలీసులు ముఠా సభ్యులు అదుపులోకి తీసుకున్నారు. విజిలెన్స్ అధికారుల పేరుతో అయిల్ ట్యాంకర్ యజమానుల వద్ద ఈ ముఠా దోపిడీకి పాల్పడుతుంది. నిందితుల నుంచి రూ.8.8 లక్షలు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు అనంతపురం జిల్లాకు చెందిన రెహ్మాన్ నాయకత్వం వహిస్తున్నాడు.

దేశవ్యాప్తంగా 370 సభలు

24న తిరుపతి సభకు కేంద్రమంత్రులు

తిరుపతి,ఆగస్టు22 (ఆంఎన్ఎ): ఆర్టికల్ 370 రద్దు ఒక చారిత్రాత్మకం అని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయుడు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 370 ముఖ్యమైన ప్రాంతాల్లో విజయోత్సవ సభలను నిర్వహిస్తామని తెలిపారు. బుధవారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో తిరుపతిలో మొదటి సభను చేపడతామన్నారు. 24వ తేదీన జరిగే సభకు కేంద్ర మంత్రులు, లడక్ ఎంపీ నంగ్యాల్ హాజరవుతారని చెప్పారు. ఇదే సమయంలో రాష్ట్ర రాజధాని మార్పుపై వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. రాజధానిని మార్చాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. జగన్ వైఖరితో రాష్ట్ర ప్రజలు తిరగబడే పరిస్థితి వచ్చిందన్నారు. ఏపీలో అధికార, అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు.

అమరావతిలో వైకాపా కుట్రలు: ప్రత్తిపాటి

గుంటూరు,ఆగస్టు22 (ఆర్ఎన్ఎ): రాజధాని అమరావతి ప్రాంతాన్ని తరలించేందుకు వైకాపా కుట్రపూరితంగా వ్యవహరిస్తే సహించేది లేదని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేటలో మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో రాజధాని నిర్మాణంపై మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిఎడ్డారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తారని ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆకాంక్ష మేరకు అమరావతిలో నిర్మించిన రాజధానిని.. దొనకొండ, ఇడుపులపాయకు తరలించే ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. దీనిపై అవసరమైతే ఉద్యమబాట పడతామని.. ఆమరణ దీక్షకు సైతం వెనుకాడబోమన్నారు. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి వైకాపా కుయుక్తులకు అడ్డుకట్ట వేయాలని కోరారు. నీటి ప్రవాహాన్ని అడ్డుకొని అమరావతిని ముంచే ప్రయత్నం చేశారని పుల్లారావు ఆరోపించారు. వరద ముంపు ప్రాంతాల్లో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన చెప్పారు.

గిరిజన బాలికపై అత్యాచారంపై ఆందోళన

కాకినాడ,ఆగస్టు22 (ఆర్ఎన్ఎ): హత్యాచార నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఐద్వా మండల కార్యదర్శి ఐ.పద్మ ప్రభుత్వాన్ని కోరారు. చింతూరు మండలం మామిళ్లగూడెం గ్రామానికి చెందిన గిరిజన మైనర్ బాలిక పై అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా... ఐద్వా, గిరిజన సంఘం ఆధ్వర్యంలో నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి సెంటర్ వరకు బుధవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై కూడలిలో మానవహారంగా ఏర్పడి నిందితులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ప్రజా నాట్యమండలి, సిఐటియు, డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఐ.పద్మ మాట్లాడుతూ... గిరిజన బాలికను అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన లో ఐద్వా మండల అధ్యక్షులు పొడియం రత్తమ్మ, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఇరపా అజయ్, ప్రజా నాట్య మండలి జిల్లా కన్వీనర్ ఐవి, సిఐటియు మండల కార్యదర్శి దేగల మాధవరావు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆకిశెట్టి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ వార్తలు

అమరావతికి అచ్చిరాని కాలం

రాజధాని ప్రాంతం తరలిపోతుందన్న వాదనలు ప్రజల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిన వ్యవహారం

అమరావతి,ఆగస్టు22 (ఆర్ఎన్ఎ): అమరావతి లేచిపోతోందన్న వార్తలు ఇప్పుడు ఎపిలో రాజకీయచర్చగా మారాయి. మన రాజధాని ఎక్కడ అన్నచర్చ సాగుతోంది. ఇప్పుడు చోట ఉంటుందా..వస్తుందా..రాదా అన్నది కూడా ప్రజలను తొలుస్తోంది. అమరావతిలో ఓ అసెంబీ ,సచివాలయం తప్ప మరే ఇతరనిర్మాణాలు లేవని మంత్రి బొత్స సత్యనారాయణ అనడం, అమరావతనిని దొనకొండ ప్రాంతానికి తరలిస్తారన్నప్రచారం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా, కాలుష్య రహిత నగరంగా జగన్ తనదైన ముద్రవేసి నవ్యాంధ్ర రాజధానిని ఒక ప్రతిష్టాత్మక నగరంగా ప్రజారాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రజలు వాంఛిస్తున్నారు. నవ్యాంధ్ర రాజధానిని మారుస్తారా, లేక రాజధాని నిర్మాణాన్ని పునఃసమీక్షించి జగన్ ప్రభుత్వం తమదైన ముద్ర వేసే లక్ష్యంతో నూతన ప్రణాళికను రూపొందిస్తుందా అన్న ప్రశ్నలు ఇప్పుడుప్రతి ఒక్కరిలోనూ ఉదయిస్తున్నాయి. అమరావతి నగర భవితవ్యంపై రాజధానికి భూములిచ్చిన రైతులు, మేధావులు, దేశ విదేశాలలోని ఆంధ్ర ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరే ఈ సంశయాలకు తావిస్తోంది. రాజధాని నిర్మాణంలో 25శాతం పైగా పూర్తికాని పనులను, ప్రారంభించవలసిన పనులను నిలిపివేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ ఇవ్వలేమని చెప్పడంవల్ల అతి తక్కువ వడ్డీతో ఇస్తామన్న 300మిలియన్ డాలర్ల ఋణ సహాయం నుంచి ప్రపంచ బ్యాంకు విరమించుకుని అమరావతి అభివృద్ధి ప్రాజెక్టు నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు బాటలోనే చైనా ఆర్థిక సాయంతో నడిచే ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఎ.ఐ.ఐ.బి) అమరావతికి ఇవ్వనున్న రూ.1360కోట్ల ఋణం ఇవ్వబోవడం లేదని తెలిపింది. ఇక్కడ మొదలైన కథ ఇటీవలి వరదలతో మరింతవేడెక్కింది. మొత్తంగా ఈ ప్రాంతం నదీపరివాహకం కనుక ముంపుకు అవకాశాలు ఎక్కువని తేల్చేశారు. అంతేగాకుండా ఇది వనికిరాదని గుర్తించారు. మరోవైపు ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగా ఉన్న రాష్ట్రానికి భారీ స్థాయిలో రాజధాని నిర్మాణం అవసరం లేదని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్ భవన్, హైకోర్టు, సచివాలయం, శాసన సభ, శాసన మండలి.. వీటికి శాశ్వత భవనాలతో సహా కొత్త రాజధాని నిర్మాణానికి కావలిసిన మౌలిక వసతులను కల్పించటానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక మద్దతు ఇవ్వాలి. కేవలం నాలుగైదు భవనాలు మినహా ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక భవ్యమైన రాజధాని నగర అవసరాన్ని విస్మరించి కేంద్రం చోద్యం చూస్తోంది. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం సూతప్రాయంగా అనుమతినిచ్చి టెండర్లు పిలిచి అనంతరం నూతన నేషనల్ మెట్రో పాలసీని చూపించి, లైట్ మెట్రో అంటూ విజయవాడ మెట్రోను మళ్ళీ మొదటికి తెచ్చారు. ÷రాజధాని నగరం అంటే పరిపాలనా భవనాలు మాత్రమేననే వైఖరి ఇప్పుడు పాలకుల్లో నెలకొంది. రాష్ట్ర రాజధాని అభివృద్ధి రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగమే అన్నది గుర్తించడంలేదు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా చంద్రబాబు ప్రతిపాదించినప్పుడు నాడు ప్రతిపక్ష హోదాలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇచ్చి బలపరచారు. అయితే పోలవరం రివర్‌టెండరింగ్ మాదిరిగానే దీనిని కూడా తిరగదోడం ద్వారా మరో చఓటికితరలించే ప్రయత్నాలు సాగుతున్నాయి. తుళ్లూరు ప్రాంతం కట్టడాలకు పనికిరాదని, ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని శివరామకృష్ణ కమిటీ తేల్చిచెప్పినా చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ఎంపిక చేశారన్న విమర్శు కూడా ఉన్నాయి. రాజధాని పేరుతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అక్రమాలను ప్రపంచానికి తెలియనీయకుండా కొన్ని మీడియా సంస్థలు లేనిపోని వార్తలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మండిపడుతున్నారు. రాజధాని ముసుగులో చంద్రబాబు చేసిన అవినీతి అక్రమాలను బయటకు తెలిసేలా మీడియా వ్యవహరించాలని హితవు పలికారు. రాజధాని పేరుతో చంద్రబాబు అతని బినామీలు, అప్పటి మంత్రులు, టీడీపీ నాయకులు కోట్లాది రూపాయల విలువైన భూములను కొట్టేయడంతో పాటు కోట్లాది రూపాయల కుంభకోణాలకు పాల్పడ్డారని చెప్పారు.

మోడల్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

గుంటూరు,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): గుంటూరు అర్బన్ పరిధిలోని నగరంపాలెం మోడల్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీ బ్రిజ్ లాల్ ఇన్‌స్పెక్షన్ చేశారు. ఐజితో పాటు గుంటూరు అర్బన్ ఎస్పీ పిహెచ్‌డి రామకృష్ణ విచ్చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలోని పలు కేసుల వివరాల గురించి, అన్ని రికార్డుల గురించి ఐజి పరిశీలించారు. ఐజి అడిగిన పలు ప్రశ్నలకు.. నగరంపాలెం మోడల్ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ ఐన కె.వెంకటరెడ్డి, వెస్ట్ డిఎస్పీ బివి.రామారావు, ఎస్ఐ లు , సంబంధిత విభాగాల సిబ్బంది జవాబిచ్చారు. అన్ని కేసులు, రికార్డ్స్, విభాగాలను ఐజి పరిశీలించారు. నగరంపాలెం మోడల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ కె.వెంకటరెడ్డి, పోలీస్ స్టేషన్ పనితీరు పై సంతృప్తిని వ్యక్తపరిచారు. నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు జిల్లా స్థాయి అధికారుల నివాసాలు, జిల్లా కోర్టులు వంటి ముఖ్యమైన వ్యవస్థలు ఉన్నాయి. స్లమ్ ఏరియాలు ఉండటంతో మిక్కిలి జాగ్రత్తలు తీసుకుంటూ.. ప్రముఖుల కార్యక్రమాలకు హాజరవుతూ ధర్నాలు, నిరసన దీక్షలు వంటి కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా అప్రమత్తంగా ఉండాలని ఐజి ఆదేశించారు. నగరంపాలెం మోడల్ పోలీస్ స్టేషన్ అంతా తిరిగి పరిశీలించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది, అధికారులతో సమావేశమై వారి సమస్యలను, విజ్ఞాపన లను అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తు సందర్భముగా.. సాంకేతిక పరమైన సాక్షాలను అభియోగం పత్రాలతో జోడించడంతో సాక్షులు అనేక కారణాలతో కోర్ట్ వారి ముందు చెప్పకపోయినా కూడా కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడతాయని ఆ దిశగా అధికారులు, సిబ్బంది కేసుల్లో సాంకేతికను జోడించి, సక్రమంగా సాక్ష్యాలను సేకరించి , ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా కేసులను దర్యాప్తు చేయాలని ఐజి ఆదేశించారు. పోలీసు స్టేషన్స్ లో సిసిటిఎన్ఎస్ లో కేసుల పురోగతి , స్పందన అర్జీలు స్వీకరణా, పరిష్కార వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని కోరారు. పోలీసులు తమ తమ స్టేషన్ పరిధుల్లో నిర్వహించే చిన్న చిన్న కేసులలో విచారించి పెట్టే కేసులు నమోదు చేయడంతో శాంతి భద్రతలు కంట్రోలులో ఉంటాయని ఐజి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజి సిసి రాఘవ, నగరంపాలెం పోలీసు స్టేషన్ ఎస్ఐ లు పి.భాగ్యరాజు, జి.కిరణ్ బాబు, వై.బాధరయ్య, ఉమెన్ ఎస్ఐ కె.గీతాంజలి, డబ్ల్యుఎఎస్ఐ విజయకుమారి, స్టేషన్ రైటర్ ఎం.భూపతి, తదితర సిబ్బంది పాల్గొన్నారు

పొలాలను ముంచెత్తుతున్న డ్రెయిన్లు!

శాశ్వత నివారణచర్యలకు డిమాండ్

కాకినాడ,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): కొద్దిపాటి వర్షాలకే కోనసీమలోని ప్రధాన డ్రెయిన్లు పొంగిపోయి సమీపంలోని వరి పొలాలను ముంచెత్తుతున్నాయి. ప్రధానమైన డ్రెయిన్లతో పాటు వాటికి అనుసంధానంగా ఉన్న మైనర్ డ్రెయిన్లలో భారీగా పెరిగిపోయిన ఆక్రమణల వల్ల ముంపునీరు దిగే మార్గం లేకపోవడంతో రైతులు భారీగా మూల్యం చెల్లించాల్సి వస్తుంది. కొద్దిపాటి వర్షానికే వందల ఎకరాలు ముంపునకు గురవుతున్న పరిస్థితులు రైతులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. ప్రధానంగా మేజర్, మైనర్ డ్రెయిన్లలో ఉన్న ఆక్రమణలను తొలగించడంతో పాటు- డ్రెయిన్లలో ఉన్న వలకట్లు-, గుర్రపుడెక్క, తూటు- వంటి-మునిగిన వందలాది ఎకరాలు కోనసీమలోని కుమ్మరి కాల్వ డ్రెయిన్ అమలాపురం పట్టణాన్ని ఆనుకుని ప్రవహిస్తుంటుంది. అయినవిల్లి, అమలాపురం, అల్లవరం మండలాల మీదుగా ప్రవహించే ఈ డ్రెయిన్ గోపాయిలంక వద్ద గోదావరిలో కలుస్తుంది. ఈ డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న వేలాది ఎకరాలకు వర్షాకాలం వచ్చిందంటే ముంపు బెడద తీవ్రమవుతుంది. ఇటీవల కురిన కొద్దిపాటి వర్షాలకే అమలాపురం రూరల్ మండలం నడిపూడి, నల్లమిల్లి, జనుపల్లి, నేదునూరు గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల ఆయకట్టు భూములు పూర్తిగా నీట మునిగాయి. ప్రస్తుతం గోదావరి ప్రవాహాన్ని తలపించే రీతిలో ఉన్న ఈ డ్రెయిన్ ముంపు వల్ల ఇటీ-వలే నాట్లు- వేసిన చేలల్లోంచి వరి నారు తేలిపోయి కొట్టు-కు వస్తోంది. నారుమడులు కూడా పూర్తిగా మునిగిపోవడంతో నష్టం తీవ్రమైంది. జనుపల్లి నుంచి నడిపూడి వెళ్లే ప్రధాన రహదారి దిగ్బంధంలో ఉంది. గట్లు ధ్వంసమయ్యాయి. సమీపంలోని ఇళ్లల్లోకి నీరు కూడా చేరుకంటోంది. నల్ల వంతెన వద్ద ఉన్న అక్విడెక్టు కింద నుంచి ముంపు నీరు దిగే మార్గం మూసుకుపోవడంతో ఈ ముంపు తీవ్రత పెరిగిపోయి వందలాది ఎకరాల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

ప్రామాణిక విద్యకు కృషి చేయాలి

శ్రీకాకుళం,ఆగస్ట్22 (ఆర్ఎన్ఎ): గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రమాణాలను అందేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే మంచి ప్రామాణికమైన విద్యను అందించాలని అన్నారు. మద్యాహ్న భోజనానికి రోజు వారీ కొనుగోలు చేస్తున్న సరుకులకు రిజిస్టరును నిర్వహించి ఖర్చులను లెక్కించాలని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలిని ఆదేశించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పాఠశాలకు మార్చామని, తద్వారా చిన్నారులు అందరూ కేంద్రానికి రావడ, వాటి పనితీరులో గణనీయమైన ఫలితాలు వస్తున్నాయని వివరించారు.

26న డబుల్ డెక్కర్ రైలు ప్రారంభం

విశాఖపట్నం,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): విశాఖ - విజయవాడ మధ్య డబుల్ డెక్కర్ ఎసి రైలు ను ఈ నెల 26 న కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సురేశ్ అంగడీ ప్రారంభించనుండగా..ఉదయం 5.45 కు విశాఖ లో బయలుదేరనున్న ఈ రైలు ఉదయం 11.15 కు విజయవాడకు చేరుతుంది. అదే రోజు సాయంత్రం 5.30 కు విజయవాడలో బయలుదేరి, రాత్రి 11 గంటలకు విశాఖ కు చేరుతుంది. వారంలో 5 రోజులు గురువారం, ఆదివారం తప్ప మాత్రమే నడిచే ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు స్టేషన్లలోనే ఆగుతుంది.

అడవుల పునరుద్ధరణకు ప్రణాళిక చేయండి

అటవీ పునరుద్ధరణ పనులను పరిశీలించిన కలెక్టర్లు
మూడేళ్ల కృషితో మారిన గజ్వేల్ పరిసరాలు
కోమటిబండ మిషన్ భగీరథ పనుల పరిశీలన
కలెక్టర్లకు సిఎం కెసిఆర్ స్వయంగా వివరణ

సిద్ధిపేట,ఆగస్ట్21 (ఆర్ ఎన్ఎ): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అటవీభూముల్లో అడవుల పునరుద్ధరణకు ప్రణాళిక రూపొందించి, కార్యాచరణ ప్రారంభించాలని సీఎం కేసీఆర్ కలెక్టర్లను ఆదేశించారు. సామాజిక అడవుల పెంపకం, ఆవాస ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గించడానికి ఉపయోగపడితే.. అడవుల పెంపకం మొత్తం వాతావరణంలోనే మార్పు తెస్తుందన్నారు. వర్షాలు బాగా కురవడానికి జీవవైవిధ్యానికి ఇది దోహదపడుతుందని చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని అటవీభూములు తెలంగాణ ఏర్పడిన కొత్తలో చెట్లులేని ఎడారుల్లా కనిపించేవన్నారు. అందువల్ల అడవిని పునరుద్ధరించాలనే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేసినట్టు చెప్పారు. మూడేళ్ల క్రితం ప్రారంభమైన పునరుద్ధరణ ఫలితాలు ఇపుడు కనిపిస్తున్నాయన్నారు. ఆ ప్రాంతమంతా పచ్చని చెట్లతో కళకళ లాడుతోందని, వర్షపాతం కూడా పెరిగిందని సీఎం కేసీఆర్ తెలిపారు. 27 రకాల పండ్ల మొక్కలను కూడా అడవుల్లో పెంచడం వల్ల అవి మంకీ ఫుడ్ కోర్టుల మాదిరిగా తయారవుతున్నాయని చెప్పారు. కలెక్టర్లతో కలిసి గజ్వెల్ల నియోజకవర్గంలోని వలు ప్రాంతాల్లో కలియదిరిగారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని సింగాయిపల్లి, నేంటూరు, కోమటిబండ తదితర ప్రాంతాల్లో చేపట్టిన అటవీ పునరుద్ధరణ పనులను జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి స్వయంగా చూపించారు. అనంతరం కోమటిబండలో నిర్మించిన మిషన్ భగీరథ ప్లాంటును సందర్శించారు. అక్కడే కలెక్టర్లతో కలిసి సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజనం చేశారు. పలువురు మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, ఇంద్రకరణ్ రెడ్డిలతో పాటు ఎంపీ సంతోష్ కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, మంతంరులు జఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అడవుల పెంపుదలకు గజ్వేల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా అటవీ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ సూచించారు. రాష్ట్రంలో 66.48 లక్షల ఎకరాల అటవీ భూమి ఉందని చెప్పారు. అది మన భూభాగంలో 23.4శాతమని వివరించారు. ఇంత అటవీభూమి ఉన్నప్పటికీ అదే నిష్పత్తిలో అడవులు లేవని చెప్పారు. ప్రస్తుతమున్న అడవులను కాపాడుకోవాలని సీఎం కేసీఆర్ సూచించారు. వాటిలో మొక్కలు నాటి అడవిని పునరుద్ధరించాలని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ఈ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

అటు, గజ్వేల్ అటవీప్రాంతంలో చేపట్టిన అడవుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని అటవీశాఖ పీసీసీఎఫ్ ఆర్.శోభ, అడిషనల్ పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్ కలెక్టర్లకు వివరించారు. అడవుల్లో ఉన్న రూట్ స్టాక్ ను ఉపయోగించుకొని సహజమైన పద్ధతిలో చెట్ల పెంపకం చేపట్టామన్నారు. అడవి చుట్టూ కందకాలు తీసామని చెప్పారు. అందువల్ల అడవికి రక్షణ ఏర్పడుతుందని బయటి జంతువులు లోపలకు రావడంగానీ లోపలి జంతువులు బయటకు వెళ్లడం కానీ సాధ్యం కాదని చెప్పారు. ఆ కందకాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల చెట్లకు కావల్సిన తేమ అందుతోందన్నారు. కందకాల కట్టలపై గచ్చకాయ చెట్లు నాటడం వల్ల అడవికి సహజమైన రక్షణ ఏర్పడుతోందని తెలిపారు. 27రకాల పండ్ల చెట్లు కూడా అడవుల్లో పెంచుతున్నామని, దీనివల్ల గ్రామాలు, పట్టణాల్లోని కోతులు అడవికి వాపస్ పోతున్నాయన్నారు. అడవుల పునరుద్ధరణ వల్ల

కాలుష్యం, ఉష్ణోగ్రతలు తగ్గి? వర్షపాతం పెరుగుతుందని చెప్పారు. ఆయా జిల్లాల్లోని అటవీభూముల్లో అడవుల పునరుద్ధరణకు అవసరమయ్యే కాంపా నిధులు అందుబాటులో ఉన్నాన్నారు. చెట్ల పెంపకానికి అవసరమైన చర్యలు అటవీశాఖ ద్వారా తీసుకుంటామని తెలిపారు. అడవుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం కలెక్టర్లు కోమటిబండలో నిర్మించిన మిషన్ భగీరథ ఎ÷-లాంటును సందర్శించారు. అక్కడే సీఎం కేసీఆర్ కలెక్టర్లతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వారితో సమావేశమయ్యారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం, కొత్త మున్సిపల్ చట్టం అమలుపైన చర్చించారు. కొత్త రెవెన్యూ చట్టం రూపకల్పనపైన చర్చ జరిపారు. పల్లెలు, పట్టణాలు పచ్చదనం, పరిశుభ్రతతో కళకళ లాడాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం కేసీఆర్ అన్నారు. అందుకు అనుగుణంగా 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. అవినీతికి ఆస్కారం లేని.. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగని పారదర్శకమైన రెవెన్యూ చట్టానికి ప్రభుత్వం రూపకల్పన చేస్తోందని సీఎం కేసీఆర్ తెలిపారు.

వంగపహాడ్ ప్రభుత్వ పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్

వరంగల్,ఆగస్టు22 (నేటినిజం ప్రతినిధి): ఆటలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. దేవులపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. హసనపర్తి మండలం వంగపహాడ్ ప్రభుత్వ పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ ను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మానసిక ఎదుగుదలకు విద్యతో పాటు శారీరక దృఢత్వానికి, మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో అవసరం అని తెలిపారు. పాఠశాలల్లో విద్యను అందించడం తో పాటు ఆటలు కూడా అందించాలని అయన తెలిపారు. ఈ పాఠశాలను రిజిస్ట్రార్ ఇప్పటికే దత్తత తీసుకు న్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేశారు.క్రికెట్ కిట్, వాలీ బాల్, బాస్కెట్ బాల్ ఫుట్ బాల్, చెస్ , క్యారం బోర్డ్, చెస్ బోర్డు తదితర ఆట వస్తువులను విద్యార్థులకు అందజేశారు. దీనితో పాటు ఈనెల 27 నుండి 31వ తేదీ హరిత హారం , పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమాలతో పాటు పాఠశాల అదే విదంగా గ్రామంలో మొక్కలను ఎన్ ఎస్ ఎస్ వాలింటీర్ల సహకారంతో నాటనున్నారు. ఈ కార్యక్రమంలో మన బడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శోభ రాణి, ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.టి.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాలుగొన్నారు.

కేంద్రానికి తెలిపే నిర్ణయాలు

ఎంపి విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు
పీయూష్ గోయల్‌తో ఎంపిల భేటీ
ఎపి అభివృద్ధికి పాటుపడతానన్న కేంద్రమంత్రి

న్యూఢిల్లీ,ఆగస్టు22 (ఆర్ ఎన్ఎ): ఏ నిర్ణయమైనా కేంద్రానికి తెలిపే తీసుకుంటున్నామని వైకాపా ముఖ్యనేత, ఎంపీ విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సంప్రదించే తీసుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వం అవినీతికి పాల్పడి రాష్ట్ర ఖజానాను దోచుకుందని.. అలాంటి వారందర్నీ చట్టపరిధిలోకి తీసుకురావాలనేదే తమ దృఢ సంకల్పమన్నారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడిన ఆయన కొండవీటి వాగు వల్ల అమరావతి ముంపునకు గురయ్యే ప్రమాదముందని చెప్పారు. అవినీతి నివారణలో తమ సంకల్పానికి మోదీ, అమిత్‌షా ఆశీస్సులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. పోలవరం రివర్స్ టెండరింగ్, పీపీఏ అంశాల్లోనూ ప్రధాని మోదీతో మాట్లాడాకే సీఎం నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇదిలావుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బృందం బుధవారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి పియూష్ గోయల్‌ను కలిసింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి నేతృత్వంలో కేంద్రమంత్రిని కలిసిన ఎంపీల బృందం.. ఏపీలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టలపై చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేయడానికి వెంటనే నిధులను విడుదల చేయాలని..

రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. దీనికి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించారు. ఏపీ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని.. రాష్ట్రాభివృద్ధికి తప్పకుండా సహకరిస్తామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు, నేతల మనోభావాలను తాము గౌరవిస్తామని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. వాల్తేరు డివిజన్‌ను యథాతథంగా విశాఖ రైల్వే జోన్ లో కొనసాగించాలని మంత్రిని కోరారు. ఇచ్ఛాపురం, పలాస స్టేషన్లను రాయగఢ డివిజన్‌కు తరలించాలని నిర్ణయించారని.. ఆ స్టేషన్లను వాల్తేరు డివిజన్‌లోనే కొనసాగించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్టు విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఈ భేటీ అనంతరం పీయూష్ గోయల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సత్వర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కొత్త లైన్ల నిర్మాణం, ఆధునీకరణ పథకంలో మరికొన్ని రైల్వే స్టేషన్లను జోడించాలని ఎంపీలు కోరారన్నారు. వీటన్నింటినీ నెరవేర్చే బాధ్యత రైల్వేశాఖపై ఉందని.. సాంకేతికత, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఏపీ ప్రజలతో పాటు దేశ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం విజయసాయి రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతో సంప్రదించి, వారి అనుమతితోనే రివర్స్ టెండరింగ్ చేస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వం చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని ఆయన సూచించారు. నారా లోకేష్ అవగాహన లేమితో ట్వీట్‌లు చేస్తున్నారని.. సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రయోజనాల కోసమే అమెరికాలో పర్యటిస్తున్నారన్నారు. ఆయన ట్వీట్లను చూస్తుంటే ఎవరో కార్యాలయ సిబ్బంది చేస్తున్నట్టుగా ఉందన్నారు.

జనాభా పెరుగుదలతో విస్తరిస్తున్న కరీంనగర్

అందుకు తగ్గట్లుగా కనిపించని రోడ్లు, డ్రైనేజీలు
ప్రజలకు అందుబాటులో లేని టాయిలెట్లు

కరీంనగర్,ఆగస్టు 22(ఆంఎన్ఎ): స్మార్ట్ సిటీగా విస్తరిస్తున్న కరీంనగర్ అంతకు మించిన సమస్యలతో అలరారుతోంది. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇప్పుడు ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెడుతున్నారు. రోడ్లు డ్రైనేజీ సమస్యలు యధాతథంగానే ఉన్నాయి. నగరంలో జనాభా రోజురోజుకు పెరుగుతుండడంతో విస్తీర్ణంపెరిగింది. ఒక పనికోసం ఇంటినుంచి బయలుదేరిన వ్యక్తి మళ్ళీ ఇంటికిచేరుకోవాలంటే సమయంతోపాటు అనేక అనర్థాలు కూడా చోటు చేసుకుంటాయి. అంతేకాక వ్యయం కూడా అవుతుంది. జిల్లా కేంద్రంలోనివసించే వారే కాకుండా వివిధ పనులపై ఇతర జిల్లాలనుంచి, గ్రామీణ ప్రాంతాలనుంచి తరలి వస్తుంటారు. వీరి పనులు పూర్తి చేసుకునే సరికి దాదాపు రోజంతా పట్టే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో అన్నింటికి ఆదర్శంగా కరీంనగర్ పట్టణం ఎదిగి తీరుతుందని, ఖచ్చితంగా తీర్చిదిద్దు తామని గొప్పగా చెప్పుకున్నా ఆ మాటలు కేవలం నీటి మూటలుగానే మిగులుతున్నాయి. ప్రజల కనీస అవసరాలైన నగరంలో ఎక్కడ సంచరించినా కూడా అప్పటికప్పుడు అవసరమయ్యే టాయిలెట్లు, మరుగు దొడ్లు అందుబాటులోకి తీసుకురావడంలో స్థానిక అధికారులు, మున్సిపాలిటీతోపాటు ప్రజా ప్రతినిధులు ఏమాత్రం దృష్టి సారించడంలేదనేది వాస్తవం. దీంతో ప్రజలు ప్రతి రోజు నానాతంటాలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే ఈమధ్య కాలంలో లఘుశంక తీర్చుకోవాలనుకునే వారిఅవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయి. ఎక్కడికెల్లాలో ఎలా పనిపూర్తి చేసుకోవాలో కూడా తేల్చుకోలేని ఆయోమయ పరిస్థితి ఉంటుంది. నగరంలో జనాభా పెరుగుతుండడంతొ టాయ్‌లెట్ల నిర్మాణం చేయడంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు కూడా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. నగరంలో మహిళల పరిస్థితి అయితే చెప్పనవసరం లేదు. మహిళలు ఆరెండు కార్యక్రమాలు వచ్చాయంటే ఎంత ఒత్తిడికి గురవుతుంటారో అనుభవించే వారికే అర్థం అవుతుంది. నగరంలో విస్తృతంగా ప్రజల రవాణా కూడళ్లలో, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాల్లో ఎక్కడపడితే అక్కడ మరుగుదొడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆదేశించినా అమలుకాలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. నగరంలో 3.50 లక్షల జనాబా ఉంది. వీరందరితోపాటు నిత్యం వివిద పనులపై వచ్చివెల్లే వారి సంఖ్య రోజు 50వేలకుపైగానే ఉంటారనేది వాస్తవం. ఉత్తర తెలంగాణాలోనే అతిపెద్ద బిజినెస్ సెంటంగా కరీంనగర్‌కు పేరుంది. నగరంలో నడిబొడ్డున ప్రధాన బిజినెస్ కార్యక్రమాలు నిర్వహించే గంజ్ టవర్ సర్కిల్,రాజీవ్ చౌక్, వీక్లిమార్కెట్, గీతాభవన్ తదితర ప్రాంతాల్లో నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రధానంగా టవర్ సర్కిల్‌లో మూడంటే మూడే ఉన్నా అవిఏమాత్రం ప్రజల అవసరాలను తీర్చడంలేదు. రోజు లక్షలాది రూపాయల వ్యాపారం జరుగుతుంది. వివిధ గ్రామాలనుంచే కాక ఇతర జిల్లాలనుంచి కూడా వచ్చి వెల్లేవారు అంతా చేరుకునేది టవర్ సర్కిల్‌లోకే.. అయితే వారి పనులు పూర్తయ్యేవరకు ఖచ్చితంగా సాయంత్రం ఓసారి రాత్రి కూడా అవుతుంది. ఈ క్రమంలో ఆడ, మగ వారికి మూత్రం వచ్చినా, దొడ్డికి వచ్చినా కూడా వారి బతుకు ఆగం కావాల్సిందే అన్న స్థితి ఉంది. కనీస అవసరాలకు అనుగుణంగా కరీంనగర్‌ను తీర్చిదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సెప్టెంబర్15 నాటికి బతుకమ్మ చీరలు

- సిరిసిల్లలో 40.50కోట్ల మీటర్ల క్లాత్‌కు ఆర్డర్ ఇచ్చాం
- 64 ఎకరాలలో రూ. 175కోట్లతో అపెరల్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం
- సిరిసిల్ల ఒక తిర్పూర్ స్థాయికి చేరుకోవాలి
- టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల , ఆగస్టు22(నేటినిజం ప్రతినిధి) : సెప్టెంబర్ 15 నుంచి బతుకమ్మ పండుగ చీరలను పంపిణీ చేయనున్నట్లు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్.. మాట్లాడారు.. కోటి మంది మహిళలకు సెప్టెంబర్ 15 నాటికి బతుకమ్మ చీరలు ఆడబిడ్డ లకు పోతున్నాయన్నారు. భారతదేశంలో వ్యవసాయం తర్వాత చేనేత రంగం అభివృద్ధికి ప్రణాళికాబ ద్ధంగా ముందుకు వెళ్తున్నామ న్నారు. రాష్ట్రంలోని నేతన్నలకు గణనీయమైన మద్దతు, గౌరవం, భద్రతతో కూడిన జీవనోపాధిని కల్పించామని చెప్పారు. సిరిసిల్లలో 40 కోట్ల 50 లక్షల మీటర్ల క్లాత్‌కు ఆర్డర్లిచ్చామని.. దీంతో ఎనిమిది నెలలపాటు నేతన్నలకు ఉపాధి పెరిగిందని కేటీఆర్ చెప్పారు. 808 మంది నేతన్నలకు ఐదు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. 10 శాతం యారన్‌పై సబ్సిడీ ద్వారా ప్రభుత్వంపై తొమ్మిది కోట్ల రూపాయల భారం పడుతుందన్నారు. కార్మికుల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి రూ. 380 కోట్లు వెచ్చిస్తామని, 72 ఏళ్లలో భారతదేశంలో ఎవ రూ చేయని విధంగా సీఎం చేతుల మీదుగా సిరిసిల్లలో ప్రారంభిస్తా మన్నారు. సిరిసిల్లలో వీవింగ్ పార్కుకు బీజం వేస్తామన్నారు. 64 ఎకరాలలో రూ. 175 కోట్లతో అపెరల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని, అందులో పదివేల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తామని ఆయన చెప్పారు. చేనేత రంగానికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. 11 వేల మంది నేత కార్మికులకు రుణమాఫీ చేశామని, సిరిసిల్లలో ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లే నేత కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు

సిరిసిల్లలో చేనేత కార్మికుల అభివృద్ధిపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న స్థానిక ఎమ్మెల్యే, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్. చిత్రంలో రసమయి బాలకిషన్, కమిషనర్ శైలజా రామయ్యర్ ఉన్నారు

అండమాన్‌లో స్వల్ప ప్రకంపనలు

చెన్నై,ఆగస్టు22(ఆర్ఎన్ఎ): అండమాన్ నికోబార్ దీవుల్లో భూకంపం సంభవించింది. నికోబార్ దీవుపాల్లో బుధవారం మధ్యాహ్నం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 4.6గా నమోదయినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. బుధవారం మధ్యాహ్నం 2.49 గంటల సమయంలో నికోబార్ ప్రాంతంలో భూమి కంపించినట్లు అధికారులు తెలిపారు. అలానే గుజరాత్ కచ్ ప్రాంతంలో సోమవారం భూకంపం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదని పేర్కొన్నారు. కచ్ జిల్లాలోని భచావుకు 6 కిలోమీటర్ల వాయువ్య దిశలో సోమవారం మధ్యాహ్నం 2.43 గంటలకు భూకంపం సంభవించిందని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సీస్మోలాజికల్ రీసెర్చ్ అధికారులు తెలిపారు.

12 శాతం గిరిజన రిజర్వేషన్లు రావాల్సిందే

ఆదిలాబాద్,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం ఆగదని బంజార సేవాసంఘం జిల్లా నేతలు అన్నారు. తాము సిఎం కెసిఆర్ హామీ మేరకే పోరాడుతామని అన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను సిఎం కేసీఆర్ విస్మరించడం సరికాదని అన్నారు. 12శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోవడంతో ఉద్యోగాల్లో గిరిజనులు ఎంతో నష్టపోయారన్నారు. తాండాలను పంచాయతీలుగా గుర్తించిన కెసిఆర్, పేద గిరిజనులకు మూడెకరాల భూపంపిణీ చేస్తామని ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోవాలని కోరారు. దేశంలో 640 గిరిజన తెగలున్నాయని, అందరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు. కొందరు అధికారులు గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టే యత్నం చేస్తూ లంబాడీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గిరిజనులను మోసం చేస్తోందన్నారు. ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు కేవలం గిరిజనులకే కాదు ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు సైతం ఇవ్వాలన్నారు. ఈ ప్రభుత్వం గిరిజనులను అన్ని విధాలుగా మోసం చేస్తోందన్న విమర్శలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు.

సిట్ పోలీసుల్ని

కాల్చిచంపిన దుండగులు

- బీహార్‌లో దారుణ ఘటన
- నిందుతుల కోసం పోలీసుల ముమ్మర గాలింపు

పాట్నా, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : బీహార్‌లో దారుణం చోటుచేసుకుంది. సరన్ జిల్లాలోని మర్హౌరా బస్ స్టాండ్ సమీపంలో ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)కు చెందిన ఇద్దరు పోలీసులను గుర్తు తెలియని దుండగులు కాల్చిచంపారు. ఈ ఘటనలో దుండగుల దాడిలో మరో పోలీసు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతి చెందిన సిట్ అధికారి మిథ్లేష్ కుమార్ షా, కానిస్టేబుల్ మహ్మద్ అఫ్రోజ్ గాను గాయపడిన మరో కానిస్టేబల్ రజనీష్ గా గుర్తించారు. రజనీష్ ను వెంటనే పాట్నా మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ (పిఎంసిహెచ్) లో తరలించి చికిత్సనందిస్తున్నారు. కాగా చప్రాలోని మార్కెట్ ఏరియాలో ఓ కేసు విషయంలో క్రిమినల్స్‌పై దాడిచేసి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.

పోలీసులపై కాల్పులు జరిపిన అనంతరం దుండగులు పోలీసుల నుంచి ఎకె -47, రెండు పిస్టల్‌లను కూడా ఎత్తుకెళ్లారు. కాగా..రజనీష్ కు తీవ్రంగా గాయాలైనందున పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ దాడి వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. క్లూస్ టీమ్ ఘటనాస్థలాన్ని పరిశీలించి ఆధారాలను సేకరిస్తున్నారు. కాగా బస్టాండ్ సమీపంలో అకస్మాత్తుగా తుపాకీ కాల్పులు వినిపించటంతో స్థానికులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు.

హామీలను విస్మరించిన కేసీఆర్: సిపిఐ

ఆదిలాబాద్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ఎన్నికల ముందు తెరాస ఎన్నో హామీలు గుప్పించిందని, తీరా అధికారంలోకి వచ్చాక కాలక్షేపానికే పరిమితమైందని సీపీఐ నాయకుడు మాజీ శాసనసభ్యుడు గుండా మల్లేష్ అన్నారు.

ఉపాధి దొరకక యువత వలసలు వెళున్నారని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సిమెంటు పరిశ్రమను వెంటనే తెరిపించాలన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే సమస్యలు పరిష్కారం కావడం బదులు పెరిగాయిన గుండా మల్లేశ్ అన్నారు. గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడుభూములకు పట్టాలివ్వడంలో తాత్సారం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీది కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని, కార్మికుల విషయం లో కేంద్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణిని అవలంబిస్తోందని ఆరోపించారు. ఏ రంగంలో పని చేస్తున్న కార్మికులకైనా నెలకు రూ.18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండు చేస్తుంటే పట్టింపు లేకపోవడం దారుణమన్నారు. ప్రజాప్రతినిధుల వేతనాలను రూ.లక్షల్లో పెంచుతున్న పాలకులు కార్మికుల వేతనాలను పెంచేందుకు వెనకాడటం దుర్మార్గమన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న ఆరోగ్య, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్యకర్తలకు వేతనాలను పెంచాలని కోరారు. పెట్టుబడి దారులకు అనుకూలంగా చేస్తున్న కార్మిక చట్టాల సవరణను వెంటనే నిలిపివేయాలన్నారు.

బిజెపితోనే అన్నివర్గాలు న్యాయం

అందరినీ ఆదరించి అభివృద్ధి చేసే సత్తా తమదే: బిజెపి

నిజామాబాద్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): పంచాయతీ నుంచి పార్లమెంట్ మెంబర్‌దాకా బలహీన వర్గాలను బిజెపి ఆదరించిందని పార్టీ అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వంలో బలహీన వర్గాలకు, మహిళలకు కూడా స్థానం లేదనే విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణకు బిజెపియే గుండెకాయ అని అభివర్ణించారు. బలహీన వర్గాలకు, ఆడపడుచులకు, రైతులకు, దళితులకు, గిరిజన, మైనార్టీ విద్యార్థి వర్గాలకు బిజెపి అండగానిలుస్తోందని అన్నారు. వేదికని వివరించారు. విద్యార్థులను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కూడా తమదేనని అన్నారు. అదే విధంగా కేసీఆర్ తన అవసరాలకోసం, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతున్నారని ఆరోపించారు. అమరవీరులు ప్రాణత్యాగాలు తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని గుర్తుపెట్టు కోవాలన్నారు. కేసీఆర్ ఆరాచకాలను అడ్డుకోడాని కి, తెలంగాణను అభివృద్ధి పథంలో నడపడానికి బిజెపి అలుపెరగని పోరాటాన్ని సాగిస్తామని ప్రకటించారు. విశ్వనగరంగా మారుస్తామని కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్న గ్రేటర్ హైదరాబాద్‌లో కనీసంగా రోడ్లను కూడా అభివృద్ధి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రహదారులు లేకపోగా మరోవైపు పొంగిపొర్లుతున్న మురికి కాల్వల కారణంగా దోమల బెడద విపరీతంగా ఉందన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామన్న హామీలపై కార్యాచరణ లేదని ధ్వజమెత్తారు. ఇంకెంతకాలమో కేసీఆర్ ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు.

ట్రిపుల్ తలాక్ చెప్పిన వ్యక్తి అరెస్ట్

లక్నో,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ట్రిపుల్ తలాఖ్ చెప్పిన భర్తను అరెస్టు చేసిన సంఘటన యుపిలోని నిజామ్‌పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెహజిబ్, నుస్రాత్ జీహీన్ అనే దంపతులున్నారు. నుస్రాత్‌తో తెహజిబ్ గొడవ పెట్టుకొని మూడు సార్లు తలాఖ్ చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. ముస్లిం మహిళల యాక్ట్ 2019 ప్రకారం అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం తెహజిబ్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం నుస్రాత్ తన తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది.

క్రీడలు

కోహ్లి, రిచర్డ్స్ మధ్య ప్రత్యేక చర్చ.. వీడియో



ఆంటిగ్వా: ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి, విండీస్ బ్యాటింగ్ దిగ్గజం, మాజీ ఆటగాడు వివియన్ రిచర్డ్స్ మధ్య ప్రత్యేక చర్చా కార్యక్రమం జరిగింది. సమకాలీన క్రికెట్‌లో కోహ్లి బ్యాటింగ్ దిగ్గజం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకప్పటి విధ్వంసకర ఆటగాడు రిచర్డ్స్, కోహ్లి మధ్య జరిగిన స్పెషల్ ఇంటరాక్షన్ వీడియో టీజర్‌ని బీసీసీఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ఈ కార్యక్రమంలో కోహ్లి రిచర్డ్స్ నుంచి సలహాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాటింగ్‌లో ఎలాంటి ఫాస్ట్ బౌలర్ బౌలింగ్‌లోనైనా బెదురు లేకుండా ఎలా ఆడే వారని, బౌన్సర్‌లను సైతం అలవోకగా ఎదుర్కొనే ఆ ?స్థైర్యం ఏంటని ఈ వీడియోలో కోహ్లి రిచర్డ్స్‌ని ఇంటర్వ్యూ చేయడం చూడవచ్చు. కాగా, కోహ్లి బ్యాటింగ్‌పై రిచర్డ్స్ ఎన్నో సార్లు ప్రశంసల వర్షం కురిపించడం తెలిసిందే.

ది కింగ్ ఆఫ్ ఆంటిగ్వా, ది గ్రేట్ బ్యాట్స్‌మన్ ఆఫ్ ది వరల్డ్ వివియన్ రిచర్డ్స్, రన్ మెషీన్ విరాట్ కోహ్లి మధ్య స్పెషల్ ఇంటరాక్షన్ వీడియో టీజర్ ఇక్కడ చూడవచ్చు.

ఓహ్.. వాట్ ఏ ఫిట్‌నెస్: యూవీ

న్యూఢిల్లీ: భారత్ క్రికెట్ ఆటగాళ్లు వెస్టిండీస్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టీ20, వన్డే సిరీస్‌లు క్లీన్‌స్వీప్ చేసిన టీమిండియా టెస్టులకు ముందు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. మ్యాచ్ డ్రాగా ముగిసినప్పటికీ, భారత ఆటగాళ్లకు మంచి ప్రాక్టీస్ లభించింది. టెస్టు మ్యాచ్ ప్రారంభానికి ముందు టీమిండియా బృందం బాలీ బీచ్‌లో సేదతీరింది. బీచ్‌లో అందరూ ఫోటోలకు ఫోజులివ్వగా, అందులో స్పెషల్ అట్రాక్షన్‌గా కోహ్లి, బుమ్రాల సిక్స్‌ప్యాక్ నిలిచింది. ఈ ఫోటోపై ఇప్పటికే నెటిజన్స్, అభిమానులు ప్రశంసలు కురిపిస్తుండగా, ఇప్పుడు భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ చేరిపోయాడు.

కోహ్లి, బుమ్రాల ఫిట్‌నెస్ చూస్తుంటే ముచ్చటేస్తుంది. తీరికలేని క్రికెట్ ఆడుతున్నా, వారు సిక్స్‌ప్యాక్ మెయింటైన్ చేయడం చాలా గొప్ప విషయం. ఈ విషయంలో కోహ్లిని అభినందించాల్సిందే. ఎందుకంటే, ఆటలోనే కాకుండా ఫిట్‌నెస్ విషయంలోనూ అతను సహచర ఆటగాళ్లకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. కాగా, నేడు ఆంటిగ్వా వేదికగా వివియన్ రిచర్డ్స్ స్టేడియంలో ఇండియా విండీస్‌తో మొదటి టెస్టు ఆడనున్నది.

సిక్స్ ప్యాక్‌తో షాకిచ్చిన బుమ్రా.. బీచ్ పార్టీలో టీమిండియా ఆటగాళ్లు..

ఆంటిగ్వా: వెస్టిండీస్ పర్యటనలో ఉన్న టీమిండియా నేటి నుంచి ఆంటిగ్వాలో విండీస్‌తో టెస్టు సిరీస్‌లో తలపడనున్న విషయం విదితమే. ఆంటిగ్వాలోని సర్ వివియన్ రిచర్డ్స్ స్టేడియంలో నేడు భారత్, విండీస్‌ల మధ్య మొదటి టెస్టు ఆరంభం కానుంది. కాగా ఈ మ్యాచ్ కోసం సిద్ధమవుతున్న భారత ఆటగాళ్లు కాసేపు బీచ్ పార్టీలో సేదదీరారు.

ఆంటిగ్వాలోని జాలీ బీచ్‌లో విరాట్‌కోహ్లి సహా టీమిండియా ఆటగాళ్లు, సహాయక సిబ్బంది కలిసి కొంత సేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా వారందరూ బీచ్ స్విమ్మింగ్ పూల్‌లో కాసేపు ఈత కొట్టారు. అనంతరం ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ క్రమంలో తీసిన ఓ ఫొటోను కెప్టెన్ కోహ్లి తన ఇన్‌స్టాగ్రాం ఖాతాలో షేర్ చేశాడు. అందులో బుమ్రా సిక్స్ ప్యాక్‌లో కనిపించి అందరికీ షాక్ ఇచ్చాడు. కాగా ఈ ఫొటోలో మయాంక్ అగర్వాల్, ఇషాంత్ శర్మ, రిషబ్ పంత్, అజింక్యా రహానే, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్‌తోపాటు టీమిండియా సహాయక సిబ్బంది కూడా ఉన్నారు.

పంటల బీమా పథకంపై అనాసక్తి

మెదక్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు కోల్పోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా పథకం రైతుల ఆదరణ కోల్పోతున్నది. సత్ఫలితాన్నిస్తుందని భావించి రూపకల్పన చేసిన పంటల బీమా పథకం అమలులో చిత్తశుద్ధి లోపించడంతో రైతులకు ప్రయోజనం చేకూరడం లేదు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం అందించడంలో బీమా కంపెనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేయడంతో రైతులు ఈ పథకం పట్ల ఆసక్తి చూపడం లేదు. పరిహారం మంజూరైనా రైతుల చేతికి పరిహారం నిధులు ఎప్పుడు అందుతాయో తెలియని దుస్థితి నెలకొన్నది.బీమా చేసిన రైతులకు ఎదురైన చేదు అనుభవాలను చూసిన రైతులు ప్రస్తుత సీజన్‌లో ఈ పథకంలో చేరేందుకు మొగ్గుచూపడం లేదని తెలుస్తున్నది. ఏదేమైనా పంటల బీమాపథకం అమలులో ప్రభుత్వం పూర్తి గా విఫలమైందని చెప్పకతప్పదు.

వానాకాలంలో ఎండాకాలం

జంటనగరాల్లో తగ్గని ఎండల తీవ్రత
పెరుగుతున్న కరెంట్ వినియోగం

హైదరాబాద్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): కాలం కాని కాలం దాపురించింది. దేశమంతా వరదలతో కొట్టుకుని పోతుంటే జంటనగరాల్లో మాత్రం రోజులు దాటినా ఇంకా ఎండలు మళ్లీ దంచికొడుతున్నాయి. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. వేడిగాలులతో జనం విలవిలలాడుతున్నారు.

సాయంత్రం వేళలో అక్కడక్కడా చిరుజల్లులు పడినా ఆ తర్వాత భరించలేని ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీంతో కరెంట్ వినియోగం కూడా పెరుగుతోంది. ఎసిలు లేందే పట్టణ ప్రజలు ఉండలేకపోతున్నారు.

కొద్ది రోజుల క్రితం జిల్లాలో తొలకరి వర్షానికి ప్రజలు ఊరట చెందినా మళ్లీ వర్షాల జాడలేకుండా పోయింది. జూన్ మొదటి వారంలోనే నైరుతి రుతుపవనాల ఆగమనం, తొలకరి వర్షంతో ఊరడింపు కలిగింది. వర్షాకాలం ప్రవేశించినప్పటికీ ఎండకాలం తలపిస్తుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

అప్పుడప్పుడు వాతావరణంలో మార్పు చోటుచేసుకుని చల్లబడుతున్నప్పటికీ రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటున్నాయి. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో వర్షాలు కురుస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. వరణుడు కరుణ చూపినప్పటికీ కొన్ని జిల్లాల్లో ఇంకా వర్షాభావమే ఉంది. రైతాంగం ఆశించిన మేర వానలు పడలేదు. ఇటీవల బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి ఉందని వెల్లడించారు. మళ్లఈ వర్షలు పడితేనే వాతావరణం చల్లబడుతుంది.

హర్యానాలో అమానవీయ ఘటన

వివాహితతో పాటు బాలుడికి
చెప్పుల దండేసి ఊరేగింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ఓ బాలుడికి, వివాహితకు చెప్పుల దండేసి ఊరేగించారు. ఈ అమానవీయ సంఘటన హర్యానాలోని దనియాల్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బీహార్‌కు చెందిన ఓ మహిళ కర్నాల్‌లో నివసిస్తోంది.

ఈమెకు ఇద్దరు పిల్లలు. భర్త ట్రాన్స్‌జెండర్. ఈ క్రమంలో 12వ తరగతి చదువుతున్న ఓ యువకుడితో సదరు మహిళకు పరిచయం ఏర్పడింది.

వీరిద్దరి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతోందని మహిళ కమ్యూనిటీకి చెందిన బంజారా కులస్తులు పంచాయతీ పెట్టారు.

అబ్బాయిది బల్మీకీ కమ్యూనిటీ. కాగా, సర్పంచ్ నిర్ణయం మేరకు వారిద్దరినీ ఊరి నుంచి పంపించాలని నిర్ణయించారు. పంచాయతీ అయిపోయిన తర్వాత కొంతమంది బంజారాలు కలిసి బాలుడికి, వివాహితకు చెప్పలు దండేసి గ్రామంలో ఊరేగించారు. బాలుడిని తీవ్రంగా కొట్టారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఈ అమానవీయ ఘటనపై పోలీసులు స్పందించారు. ప్రస్తుతం బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకోవాలి

రోడ్లపై చెత్తవేస్తే చర్యలు

నిజామాబాద్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): పారిశుద్ధ్యనిర్వహణకు ప్రజలు ముందుకు రావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన సభ్య సమాజంలో వెనుకబాటు సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయించామని, వాటిని గ్రామస్తులు నిర్వహించుకోవాలని అన్నారు. ఇళ్ళల్లో చెత్తను రహదారులపై, రహదారులపై చెత్తను ఊరు మధ్యలో వేయరాదని ఆయన అన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. దేశాలలో రహదారులపై కాగితం ముక్కలు కూడా వేయరని అంతటి తారతమ్యం మకు వారికి ఉందని చెప్పారు. వర్మికంపోస్టు యూనిట్లను ఉపాధి హామి పథకం క్రింద మంజూరుచేస్తున్నామని, మన చెత్తతో దానిని నిర్వహించుకుని సేంద్రియను ఎరువులను తయారుచేయవచ్చని ఆయన చెప్పారు. అదేవిధంగా స్థలం ఉన్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకొని, ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన వల వాటిపై మనమే నడవడ, ఆ చెత్త ఇళ్ళల్లోకి రావడ వల అనేక రోగాలకు ఆతిథ్యయం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి నలుగురు కూలీలకు, ఇద్దరు పుణ్యాంగల కూలీలకు చెల్లించే మొత్తాన్ని ఉపాధి హామి పథకం ద్వారా అదనంగా మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు.

25న పిఆర్‌టియూ ఆధ్వర్యంలో భేటీ

మంచిర్యాల,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): ఈ నెల 25న కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో కుమురం భీం జిల్లా పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ సమస్యలపై ఇందులో చర్చిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. ప్రధానంగా నోషనల్ ఇంక్రిమెంట్లు, పదవీ విరమణ వయసు పెంపు తదితర అంశాలపై చర్చిస్తామని అన్నారు. ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించే వరకు పీఆర్‌టీయూ పోరాడుతు ందని అన్నారు. గతేడాది మే నెలలో ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు. మధ్యంతర భృతి, పీఆర్సీ, ఉద్యోగుల పదవి విరమణ వయసు 58 సంవత్సరాల నుంచి 61 వరకు పెంచుతామని చెప్పి విస్మరించారని గుర్తుచేశారు. రూ.398 వేతనంతో పని చేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్తు సదుపాయం కల్పించి కంప్యూటర్ విద్య పునఃరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి పీఆర్‌టీయూ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశానికి ఎమ్మెల్సీలు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వస్తున్నట్లు తెలిపారు.

సాంకేతిక సమస్యతోనే 'ఉదయసముద్రం' ఆలస్యం

– ఆ విషయం కోమటిరెడ్డికి కూడా తెలుసు
– రాజకీయ దురుద్దేశంతోనే పాదయాత్ర నాటకం
– ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : టన్నెల్ లైనింగ్ లో వచ్చిన సాంకేతిక సమస్యతో 'ఉదయసముద్రం' ఆలస్యం అవుతుందని, ఆ విషయం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కూడా తెలుసని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. మరో పది నెలల్లో ఉదయసముద్రం పూర్తి అవుతుందని, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే పాదయాత్ర నాటకం ఆడుతున్నరని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు శ్రీరంగ నీతులు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేతలు అర్థరహిత ఆరోపణలు చేయడం విచారకరమన్నారు.

ఉద్యమ కాలంలో చెప్పినట్లుగానే నల్లగొండ జిల్లాలో సాగు, తాగునీటి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారన్నారు. 20ఏండ్లలో జిల్లాలోని ఒక్క ప్రాజెక్టును ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టించుకోలేదని విమర్శించారు. ఆయన కేవలం హుజుర్నగర్, కోదాడలకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ ను పూర్తి చేయాలన్న లక్ష్యం టీఆరెస్ కు ఉందని గుత్తా స్పష్టం చేశారు. 2021 డిసెంబర్ నాటికి టన్నెల్ పూర్తికి అగ్రిమెంట్ ఉందని, ఎన్ఎల్బీసీ సొరంగమార్గంపై ఆధారపడి బ్రాహ్మణవెళ్ళాంల ప్రాజెక్టు రూపొందించినట్లు చెప్పారు. ఆరు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.190కోట్లు ఖర్చు పెట్టిందని, మిగతావన్నీ టీఆర్ఎస్ సర్కార్ ఖర్చు చేసిందేనని అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల మధ్య అనవసరంగా విద్వేషాలు కలిగించాలనే దుర్బుద్ధితోనే కాంగ్రెస్ నేతల ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉన్నదో కూడా తెలియదని గుత్తా ఎద్దేవా చేశారు.

రాజీవ్ హంతకురాలు నళినికి హైకోర్టులో ఊరట

మరో మూడు వారాలు పెరోల్ పొడిగింపు

చెన్నై,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసు దోషి నళిని పెరోల్ ను మద్రాస్ హైకోర్టుమరో మూడు వారాలు పొడిగించింది. తన కుమార్తె వివాహం కోసం గత నెలలో పేరోల్ పొందిన నళిని తనకిచ్చిన పెరోల్‌ను పొడిగించాలని మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో విచారించిన కోర్టు ఆమెకు మూడు వారాలు పెరోల్ పొడగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆమె ద్రవిడ ఉద్యమ తమిళ సమాఖ్య రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ సింగరాయర్ ఇంట్లో ఉండేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. నళిని రాజకీయ నాయకులను కలువకూడదని, విలేకరులకు ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని కోర్టు నిబంధనలు విధించింది.ఆగస్ట్ 25వ తేదీతో పెరోల్ గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం రావడం నళినికి కాస్త ఊరట కలిగించే అంశం. వెల్లూరు కారాగారంలో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న నళినికి జులై 25న నెల రోజుల పెరోల్‌ను మద్రాస్ హైకోర్టు మంజూరు చేసింది. ఆగస్ట్ 25వ తేదీతో ఈ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో తన కుమార్తె పెళ్లికి ఏర్పాట్లు పూర్తి కాలేదని.. అందువల్ల మరో నెల రోజుల పెరోల్‌కు అనుమతినివ్వాలని మద్రాస్ హైకోర్టులో నళిని ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. తన కుమార్తె లండన్‌లో ఉందని.. సెప్టెంబర్ తొలి వారంలో ఆమె ఇండియాకు వస్తుందని.. ఆమె వచ్చాక పెళ్లి ఏర్పాట్లు మొదలుపెట్టాలని భావిస్తున్నందు వల్ల పెరోల్‌ను పొడిగించాలని పిటిషన్‌లో నళిని పేర్కొంది. జైలు ఉన్నతాధికారులు తన అభ్యర్థనను తిరస్కరించడంతో నళిని కోర్టును ఆశ్రయించింది. ఆమె పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం మూడు వారాల పాటు పెరోల్‌ను పొడిగించింది.

ప్లాస్టిక్ కవర్‌లో మృతశిశువు

హైదరాబాద్,ఆగస్ట్22 (ఆర్ఎన్ఎ): మీర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని నందనవనంలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన ఆడశిశువును 76వ బ్లాక్‌లో ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి వదిలేసి వెళ్లిపోయారు. శిశువు మృత దేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందిం చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. పసికందు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే శిశువును వదిలిపెట్టి వెళ్లిన వారి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీటీవీ కెమెరా ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దీని ఆధారంగా ఎవరు దీనిని వదిలేశారన్నది గుర్తిస్తామని చెప్పారు.

పార్టీ మారే ప్రసక్తి లేదు: ఏలేటి

నిర్మల్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): తాను పార్టీ మారుతున్నట్టు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌ను వీడనని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్దికోసమే టీఆర్ఎస్ ప్రభుత్వం జిమ్మిక్కులు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఇచ్చిన హామీలను విస్మరించిన టిఆర్ఎస్ ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. ఇతర పార్టీల వరాఇని చేర్చుకోవడం మినహా చేసిందేమీ లేదన్నారు. బిజెపి కూడా అదే బాటలో ఉందన్నారు.

మందకృష్ణకు తప్పిన ప్రమాదం

కాలు బెణకడంతో స్వల్ప గాయం

భద్రాచలం,ఆగస్ట్22 (ఆంఎన్ఎ): జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు స్వల్ప గాయం అయింది. గురువారం ఉదయం వాకింగ్ చేస్తుండగా కాలు గుంతలో పడటంతో ఒక్కసారిగా ఆయనకు భరించలేని నొప్పి వచ్చింది. దీంతో స్థానిక నాయకులు ఆయనను పట్టణంలోని ఆర్థోపెడిక్ డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. ఆయనకు ఎక్స్‌రే తీయగా కుడికాలు చిటికెన వేలు వద్ద ఫ్యాక్చర్ అయినట్లు గుర్తించారు. దీంతో మందకృష్ణకు డాక్టర్ సుదర్శన్ రావు చికిత్స నిర్వహించి మూడు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని, వాకర్ సహాయంతో నడవాలని సూచించారు. ఇదిలా ఉండగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాలు భద్రాచలంలో రెండు రోజులపాటు నిర్వహిస్తుండడంతో మంద కృష్ణ గురువారం ఉదయం భద్రాచలం వచ్చారు. ఈ సమావేశాల్లో ఆయన పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. వాస్తవానికి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఈ నెల 12, 13 తేదీల్లో వరంగల్ జిల్లా మేడారంలో నిర్వహించాలి ఉంది. అక్కడ వర్షాలు పడుతుండడంతో సమావేశాలను వాయిదా వేశారు. ఈ క్రమంలో భద్రాచలంలో వీటిని నిర్వహించనున్నారు.

సినిమా

సెప్టెంబర్ 6న 'మగాముని' విడుదల

ఆర్య హీరోగా నటించిన 'మగాముని' చిత్రం సెప్టెంబర్ 6న విడుదల కానుంది. గత కొన్ని రోజులగా మంచి విజయం కోసం ఎదురుచూస్తున్న ఆర్య ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ చిత్రంలో నటించారు. 'మౌనగురు' చిత్ర ఫేమ్ శాంతకుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా, ఆర్య సరసన ఇందూజ, మరో కీలకపాత్రలో మహిమా నంబియార్ నటించారు. పూర్తి ఫ్యామిలీ కథనంతో రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ పతాకంపై జ్ఞానవేల్ రాజా నిర్మిస్తుండగా, తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పనులు పూర్తిచేసుకొని పోస్టుప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

రీ ఎంట్రీ ఇస్తున్న ప్రసన్న

ప్రసన్న మలయాళ చిత్ర పరిశ్రమలో విలన్‌గా ఎంట్రీ ఇచ్చాడు. ఫైవ్‌స్టార్ చిత్రం ద్వారా కోలీవుడ్‌కు పరిచయం అయిన ప్రసన్న ఏడాదికి రెండుమూడు చిత్రాల్లో నటిస్తూవచ్చాడు. ఈ నేపథ్యంలో ఆయనకు హీరో అవకాశాలు తగ్గుముఖం పట్టడంతో నెగటివ్, విలన్ పాత్రల్లో నటించడం ప్రారంభించాడు. తన 25వ చిత్రం 'తిరుట్టు పయ్యలే 2'లో నెగటివ్ పాత్రలో నటించి అందరి ప్రశంసలతో పాటు ఫిల్మ్‌ఫేర్ అవార్డును కూడా అందుకున్నాడు. అనంతరం రవి దర్శకత్వంలో సాయి ధర్మతేజ్ నటించిన 'జవాన్' లో స్టైలిష్ విలన్‌గా నటించి టాలీవుడ్‌లో కూడా మంచి పేరు సంపాదించుకున్నాడు. ఆదేబాటలో ఇప్పుడు మాలీవుడ్ ఆరంగేట్రం చేశాడు. పృథ్వీరాజ్ హీరోగా నటిస్తున్న 'బ్రదర్స్ డే' చిత్రంలో విలన్‌గా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి హాస్య, గుణచిత్ర నటుడైన కళాభవన్ సాజన్ దర్శకత్వం వహిస్తున్నారు.

ఆసక్తి కలిగిస్తున్న 'పహిల్వాన్' ట్రైలర్

ఈగ, బాహుబలి వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకి దగ్గరైన కన్నడ నటుడు సుదీప్. ప్రస్తుతం ఈ నటుడు ఎస్.కృష్ణ దర్శకత్వంలో పహిల్వాన్ అనే చిత్రం చేస్తున్నాడు. స్వప్న కృష్ణ పహిల్వాన్ నేతృత్వంలో నిర్మితమవుతున్న ఈ చిత్రంలో కిచ్చ సుదీప్ పహిల్వాన్‌గా కనిపించబోతున్నారు. ఈ సినిమా కోసం పలు కసరత్తులు సైతం చేశారు సుదీప్. ప్రముఖ బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తొలిసారిగా సుదీప్ ఈ సినిమాలో కుస్తీ వీరునిగా, బాక్సర్‌గా అభిమానులను అలరించబోతున్నారు. ఆకాంక్ష సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో కబీర్ దుహాన్‌సింగ్ ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. స్టంట్స్ కోసం హాలీవుడ్ నుంచి లార్వెన్ సోహైల్ అనే నిపుణున్ని కూడా పిలిపించారు.

అర్జున్ జన్యా సంగీతం అందించిన ఈ చిత్రం తెలుగులో పహిల్వాన్ అనే టైటిల్ తో విడుదల కానుంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఫస్ట్ లుక్ విడుదల చేయించారు. తాజాగా చిత్ర ట్రైలర్ విడుదలైంది. ఇందులోని సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయి. బలం ఉందనే అహంతో కొట్టేవాడు రౌడీ..బలమైన కారణం కోసం కొట్టేవాడు యోధుడు అనే డైలాగ్ ఆకట్టుకుంటుంది. తన కలని సుదీప్ ఎలా నెరవేర్చుకున్నాడో సినిమా చూస్తే అర్థమవుతుంది. సెప్టెంబర్ 12న చిత్రం విడుదల కానుంది.

ప్రత్యేక గీతంలో కాజల్

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా అల వైకుంఠపురములో. అల్లు అర్జున్ సరసన పూజ హెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో సుశాంత్, టబు, నవదీప్, జయరామ్, నివేదా పేతురాజ్‌లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మరో ఇంట్రస్టింగ్ అప్‌డేట్ టాలీవుడ్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది.ఈ సినిమాలో ఓ ప్రత్యేక గీతంలో టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ నర్తించనున్నారట. గతంలో జనతా గ్యారేజ్ సినిమాలో ఎన్టీఆర్‌తో స్పెషల్ సాంగ్‌లో నటించిన కాజల్, ఇప్పుడు బన్నీతో కలిసి ఆడిపాడేందుకు రెడీ అవుతున్నారు. హారిక హాసిని క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా 2020 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

భారతదేశంలోకెల్లా అతిపెద్ద పాటల వేదిక 'రేడియో సిటీ సూపర్ సింగర్' 11వ సీజన్ ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 22 భారతదేశంలోని అగ్రశ్రేణి రేడియో నెట్ వర్క్ 'రేడియో సిటీ' దేశంలోకెల్లా అతిపెద్ద గాయకుల పోటీ 'రేడియో సిటీ సూపర్ సింగర్' 11వ ఎడిషన్ పోటీ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. రేడియో సిటీ, సుజుకి గిక్సర్ పోషకత్వంలో రేడియో సిటీ సూపర్ సింగర్ పోటీ నిర్వహిస్తోంది. తద్వారా భారతదేశంలోని ప్రతిభావంతులైన గాయకుల్లో ప్రతిభను వెలికి తీసే వారసత్వాన్ని ముందుకు తీసుకెళుతోంది 'రేడియో సిటీ'.

ఏయేటికాయేడు భారత దేశంలోని ప్రతిభావంతులైన గాయకుల్లో వెలికితీస్తున్న రేడియో సిటీ సూపర్ సింగర్ పోటీల్లో ప్రతియేటా పురోగతి సాధించడం తోపాటు అసాధారణ గుర్తింపును పొందుతోంది.

39 నగరాల పరిధిలో ప్రతిభను వెలికితీస్తూ తమ వాణిని వినిపించాలని ఆకాంక్షిస్తున్న లక్షల మంది వర్ధమాన గాయకుల్లో ప్రతిభను విజయవంతంగా వెలికితీసి ఉత్తమ గాయకులను జాతి ముందు నిలుపడం ద్వారా దేశంలోకెల్లా అత్యంత ప్రజాదరణ పొందిన రేడియో పాటల షోగా నిలిచింది.

వినూత్నంగా, సృజనాత్మకంగా ముందుకు సాగుతున్న రేడియో సిటీ సూపర్ సింగర్ పోటీ.. టెంట్ పోల్ ప్రాపర్టీస్‌లో ఒకటిగా నిలిచింది. దేశ వ్యాప్తంగా 6.9 కోట్ల మందికి పైగా వీక్షకుల దరికి ఈ ప్రతిభా పోటీ చేరుతోంది. సంవత్సరాల తరబడి గేయకులను ప్రోత్సహిస్తూ మధురమైన పాటలు పాడే వారిలోని నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు వీలు కలిగిస్తోంది.

రేడియో సిటీ సూపర్ సింగర్ 11వ ఎడిషన్ ప్రారంభం సందర్భంగా రేడియో సిటీ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ కార్తీక్ కల్లా మాట్లాడుతూ.. 'రేడియో సిటీ సూపర్ సింగర్ గత 10 సంవత్సరాలుగా జూనియర్ గాయకులు తమ ప్రతిభను కనబరిచేందుకు వేదికగా మారింది. దేశవ్యాప్తంగా 39 నగరాల పరిధిలో 6.9 కోట్ల మందికి పైగా శ్రోతల వద్దకు సూపర్ సింగర్ పోటీలను తీసుకెళుతున్నది.

సినీ పరిశ్రమలోనూ, దేశంలోనే దశాబ్ద కాలంగా నిరంతరం అత్యంత ప్రజాదరణ గల ప్రతిభావంతుల అన్వేషణలో నిబద్ధతతో ముందుకు సాగుతోంది. ప్రతి సంవత్సరం ఎప్పటికప్పుడు వినియోగదారుల్లో ప్రతిస్పందన పెరుగుతోంది. రేడియో సిటీ సింగర్ 11వ వార్షికోత్సవం జరుపుకుంటున్నది. ఇప్పటికే రేడియో సిటీ సింగర్ 11వ వార్షికోత్సవ అడిషన్లు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. దేశవ్యాప్తంగా నగరాల వారీగా ఆకాంక్ష పరుల నుంచి ఎంట్రీలను ఆహ్వానిస్తోంది. గేయాలపన పోటీల్లో రేడియో సిటీ స్టూడియోలు, మాల్స్‌కు అభ్యర్థులను ఆహ్వానిస్తోంది' అని తెలిపారు.

భారత్‌తో ఇక మాటల్లేవ్..

- పాక్ ప్రధాని ఇమ్రాన్

న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ఆర్ఎన్ఎ) : భారత్‌తో చర్చలకు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం లేదని పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు. విదేశీ మీడియాతో మాట్లాడుతున్న సందర్భంలో ఆయన అసహనంతో ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం ఇమ్రాన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. భారత ప్రధాని మోదీ చర్చలకు ఆహ్వానించిన ప్రతీ సందర్భంలో తమ సైన్యాన్ని దెబ్బ తీస్తున్నారని ట్రంప్‌తో ఇమ్రాన్ చెప్పినట్లు తెలిసింది. న్యూయార్క్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇమ్రాన్ మాట్లాడుతూ.. తాను శాంతి గురించి చర్చలు జరిపేందుకు ప్రయత్నించిన ప్రతిసారి.. భారత్ కేవలం బుజ్జగింపులాగానే భావిస్తోందని.. ఇంతకు మించి తాము ఏమీ చేయలేమని చెప్పారు. అణ్వాస్త్ర బలం ఉన్న తమ ఇరు దేశాల మధ్యా రోజురోజుకూ పెరుగుతున్న యుద్ధ వాతావరణంపై ఆందోళన చెందుతున్నట్లు ఇమ్రాన్ తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుపై స్పందిస్తూ.. ఈ విషయంలో ఇండియాతో తాడోపేడో తేల్చుకుంటామని.. అంతర్జాతీయ న్యాయస్థానంతో పాటు ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకెళ్లి మరింత బలంగా తమ వాదన వినిపిస్తామని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు.

ఇదేనా మానవత్వం!

- మృతదేహానికి దారివ్వని కుల అహంకారం
- బ్రిడ్జి నుంచి జారవిడిచి అత్యక్రియలు నిర్వహించిన బంధువులు
- తమిళనాడులో దారుణ ఘటన
- విచారణకు ఆదేశించిన వెల్లూరు కలెక్టర్ షణ్ముగ సుందరం

చెన్నై, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : ఆకాశానికి నిచ్చెనలు వేస్తున్న రోజులివి. మనిషి ఎన్నో అద్భుతాలు సాధిస్తున్నాడు. అలాంటి ఈ రోజుల్లోనూ ఇంకా కుల పిచ్చి, కుల వివక్ష రాజ్యమేలుతున్నాయి. కులం పేరుతో మనిషిని మనిషే ద్వేషిస్తున్నాడు, దూరం పెడుతున్నాడు. కుల వివక్ష వికృత రూపానికి అద్దం పట్టే ఘటన ఒకటి తమిళనాడులో వెలుగు చూసింది. బతికున్నప్పుడే కాదు.. చనిపోయాక కూడా కనీస గౌరవం ఇవ్వడం లేదు. దళితుడనే కారణంతో దహన సంస్కారాలకు అడ్డుఅడ్డారు. కుల అహంకారంతో మృతదేహానికి దారివ్వని దారుణ ఘటన చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. వెల్లూరులో కుప్పన్ అనే దళితుడు చనిపోయాడు. దహన సంస్కారాల కోసం బంధువులు మృతదేహాన్ని తీసుకెళ్తున్నారు. ఇంతలో స్థానిక ఆధిఆత్య కులానికి చెందిన కొందరు పెద్దలు వారికి అడ్డుప డ్డారు. తమ పొలం నుంచి మృతదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్ల డానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వారు ఎంత వేడుకున్నా ఆధిపత్య కులం వారి మనసులు కరగలేదు. మరో దారి లేక బంధువులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకు న్నారు. ఓ వంతెన పైనుంచి స్ట్రెచర్ ద్వారా మృతదేహాన్ని కిందికి దించారు. అక్కడి నుంచి దహన వాటికకు తరలించారు. దీన్ని కొందరు వ్యక్తులు మొబైల్ లో షూట్ చేసి సోషల్ మీడి యాలో అప్ లోడ్ చేశారు. ఇప్పుడీ వీడియో వైరల్ అయ్యింది. దీనిపై నెటిజన్లు తీవ్రంగా స్పంది స్తున్నారు. మరీ ఇంత దారుణమా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనిషికన్నా కులం ముఖ్యమా అని ప్రశ్నిసున్నారు. బతికున్నప్పుడు ఎలానూ గౌరవం ఇవ్వరు.. కనీ సం చనిపోయాక అయినా గౌర వం ఇవ్వొచ్చు కదా అని అడుగు తున్నారు. మానవత్వం చూపించ కపోవడం శోచనీయం అంటున్నా రు. కుల పిచ్చితో, అహంకారంతో దహన సంస్కారా లకు అడ్డుపడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో దహన వాటికి లేకపో వడంతో నదికి సమీపంలోని ప్రాంతంలో దహన సంస్కారాలు చేస్తున్నామన్నారు. పొలాల నుంచి వెళ్లేందుకు అనుమతి ఇవ్వకపోడంతో.. నిచ్చెన సాయం తో మృతదేహాలను బ్రిడ్జి పైనుంచి కిందికి దించుతు న్నామని, నాలుగేళ్లగా ఇదే విధంగా చేస్తున్నామని నారాయ ణపురం గ్రామస్తుడు తెలిపాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే అగ్రకులానికి చెందిన వారు తమన ు చంపేస్తా రనే భయంతో సైలెంట్ గా ఉం టున్నామని వెల్లడ ించారు. ఇప్పుడీ వీడియో వైరల్ కావడంతో అధికా రుల్లో చలనం వచ్చింది. వెల్లూరు కలెక్టర్ షణ్ముగ సుందరం స్పంది ంచారు. దీనిపై విచారణ కోసం ఓ రెవెన్యూ బృందాన్ని పంపించా రు. విచారణలో తప్పు చేసినట్టు తేలితే చర్యలు తీసుకుంటామన్నా రు.

బాబు చేసిన తప్పులే జగన్ చేస్తున్నారు

- ప్రాజెక్టుల విషయంలో ఏకపక్షంగా వెళ్లొద్దని చెబుతూనే ఉన్నాం
- కేంద్రం సూచనలను జగన్ పట్టించుకోలేదు
- ఇప్పటికైన జగన్ తనతీరును మార్చుకోవాలి
- ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

విజయవాడ, ఆగస్టు22(ఆర్ఎన్ఎ) : గత ఐదేళ్ల కాలంలో మాజీ సీఎం చంద్రబాబు చేసిన తప్పులనే ఇప్పుడు సీఎం హోదాలో జగన్మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నాడని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. గతంలో చంద్రబాబు చేసిన తప్పులే ఇప్పుడు జగన్ ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. ప్రాజెక్టుల విషయంలో ఏకపక్షంగా వెళ్లొద్దని చెబుతూనే ఉన్నామన్నారు. న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని చెప్పినా.. జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. వారుచేసిన తప్పును ధైర్యంగా చెప్పలేక కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. రివర్స్ టెండరింగ్ విషయంలో కేంద్రం సూచనలను జగన్ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు కోర్టు ఆదేశాలతో ప్రభుత్వ నిర్ణయాలు తప్పని తేలిపోయిందని చెప్పారు. కనీసం పోలవరం అథారిటీ దృష్టికి కూడా ఏ విషయాలను తీసుకెళ్లలేన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై.. కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని హితవు పలికారు. తప్పులు చేసి బీజేపీపై నెట్టాలని సీఎం జగన్ ఎందుకు అనుకుంటున్నారని విమర్శించారు. పీపీఏల రద్దు, పోలవరం రివర్స్ టెండర్లు జగన్ స్వయంకృతాపరాదమని అన్నారు. టీడీపీలాగే జగన్ కూడా మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. పీపీఏల రద్దు విషయంలో కేంద్రం లేఖలు రాసినా జగన్ ఎందుకు పట్టించుకోలేదన్నారు. ప్రతి నిర్ణయానికీ మోదీ, షా ఆశీస్సులు ఉన్నాయనడం అబద్ధమని స్పష్టం చేశారు. ఇప్పుడు కోర్టు ఆదేశాలతో ప్రభుత్వ నిర్ణయాలు తప్పని తేలిపోయిందని చెప్పారు. కనీసం పోలవరం అథారిటీ దృష్టికి కూడా ఏ విషయాలను తీసుకెళ్లలేదన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై.. కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని కన్నా హితవు పలికారు.

ఈ నెల 23న హైదరాబాద్ లో పెన్షన్ అదాలత్ ను నిర్వహిస్తున్న

అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్ ప్లొరేషన్ అండ్ రిసర్చ్

హైదరాబాద్, ఆగస్టు 22: పెన్షన్ అదాలత్ ను ఈ నెల 23వ తేదీ నాడు ఉదయం 10గంటల 30 నిముషాల నుండి అదే రోజు సాయంత్రం 4 గంటల మధ్య కాలం లో నిర్వహించనున్నట్లు భారత ప్రభుత్వ పరమాణు శక్తి విభాగం లో భాగం గా ఉన్న అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్ ప్లొరేషన్ అండ్ రిసర్చ్ తెలిపింది. ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని బేగంపేట్ లో గల సంస్థ ప్రధాన కార్యాలయమైన ఎఎమ్ డి కాంప్లెక్స్ లో ఉంటుంది. పింఛన్ కు సంబంధించి ఏవైనా ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఎఎమ్ డి పెన్షనర్ లు / ఫ్యామిలీ పెన్షనర్ లు వారి సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ పెన్షన్ అదాలత్ కు హాజరు కావచ్చు. వారు వారి యొక్క ఇబ్బందులను ao-iii.amd@gov.in అనే ఇ-మెయిల్ ఐడి ద్వారా ముందస్తుగానే తెలియజేయవచ్చని కూడా ఎఎమ్ డి పరిపాలనాధికారి సూచించారు.

అంతర్జాతీయ గౌరవం అందుకున్న అక్యూటెస్ట్ బయోలజిక్స్

ముంబై, ఆగస్టు 22: భారతదేశ క్లినికల్ కాంట్రాక్ట్ అధ్యయన పరిశ్రమ ప్రస్తుత మార్కెట్ విలువ 500 మిలియన్లు. వచ్చే ఐదు సంవత్సరాల్లో అది రెట్టింపయి బిలియన్ డాలర్ల మార్కెట్ క్లబ్‌లో చేరనున్నది. బయోలజిక్స్, బయో సిమిలర్ ఔషధాలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా భారతదేశ అగ్రశ్రేణి కాంట్రాక్ట్ రీసెర్చ్ సంస్థ (సీఆర్ఓ) అక్యూటెస్ట్ బయోలజిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎబీపీఎల్) అన్ని ఏర్పాట్లు చేసింది.

బయోలజిక్స్, బయో సిమిలర్ల క్లినికల్ అభివృద్ధి, బయో కెమెకల్ క్యారెక్టరైజేషన్? సర్వీసులకు అగ్రశ్రేణి సీఆర్ఓగా నిలిచింది. వచ్చే మూడు సంవత్సరాలకు ఇటీవలే ఒఇసిడి - గుడ్ ల్యాబోరేటరీ ప్రాక్టీస్ (జీఎల్‌పీ) సర్టిఫికెట్ అందుకున్న ఏబీపీఎల్ గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని పొందింది.

నేవీ ముంబైలో ఏర్పాటైన ఏబీపీఎల్ పరీక్షా కేంద్రంలో ఈ ఏడాది మే నెలలో నేషనల్ గుడ్ ల్యాబోరేటరీ ప్రాక్టీస్ కంప్లియన్స్ మానిటరింగ్ అథారిటీ (ఎన్‌జీసీఎంఎ) సవివరమైన ముందస్తు తనిఖీలు జరిపిన తర్వాతే జీఎల్‌పీ సర్టిఫికెట్ జారీ చేసింది.

అమెరికా, యూరప్ సభ్య దేశాలతోపాటు ఇతర అభివృద్ధి చెందిన మార్కెట్లలో సేవలందిస్తున్న ఎబీపీఎల్ ఇటీవల ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ (ఒఇసిడి) నుంచి బయో అనలిటికల్ సర్వీసులు, బయో కెమికల్ క్యారెక్టరైజేషన్ కోసం గుడ్ ల్యాబోరేటరీ ప్రాక్టీస్ (జీఎల్‌పీ) సర్టిఫికెట్ పొందింది.

ఎబిపిఎల్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ సతీశ్ సావంత్ మాట్లాడుతూ, 'నేవీ ముంబైలోని ఎబిపిఎల్ పరీక్షా కేంద్రం విషపూరిత, మ్యూటజెనిసిటీ అధ్యయనాలు జరుపుతోంది. బయో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అంచనాలకు అనుగుణంగా అత్యంత నాణ్యతతో సేవలందిస్తూ గ్లోబల్ సర్వీస్ ప్రొవైడర్‌గా గణనీయ మైలురాయిని సాధించింది' అని చెప్పారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.